28972

# రైతు భజనావళి



ప్రచురణ:

ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెసు

విజయవాడ

# జాతీయ గీతము

జనగణమన - అధినాయక జయ హే భారత భాగ్యవిధాతా !
పంజాబ సింధు గుజరాత మరాఠా ద్రావిడ ఉత్కళ వంగ
వింధ్య హిమాచల యమునా గంగా ఉచ్ఛలజలధితరంగ
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిష మాగే, గాహే తవ
జయగాథా।

జనగణమంగళదాయక జయ హే భారతభాగ్యవిధాతా
జయహే, జయహే, జయహే. జయ జయ జయ, జయహే॥
అహరహ తవ ఆహ్వాన ప్రచారిత, శుని తవ ఉదార వాణీ
హిందు బౌద్ధ శిఖ జైన పారశిక ముసలమాన క్రిస్తానీ
పూరబ - పశ్చిమ ఆసే తవ సింహాసన పాశే. ప్రేమహార
హయ గాథా।

జనగణ - ఐక్యవిధాయక జయ హే భారతభాగ్యవిధాతా!
జయ హే, జయ హే, జయహే, జయ జయ జయ, జయహే॥
పతన - అభ్యుదయ - బంధురపంథా, యుగయుగధావిత యాత్రీ,
హే చిరసారథి, తవ రథచక్రే ముఖరిత పథ దినరాత్రి।
దారుణ - విప్లవ - మాఝే తవ శంఖధ్వని బాజే,
సంకటదుఃఖత్రాతా।

జనగణపథపరిచాయక జయ హే భారతభాగ్యవిధాతా।
జయ హే, జయహే, జయహే, జయ జయ జయ, జయ హే॥
ఘోర తిమిరఘన నివిడ నిశీదే పీడిత మూర్ఛిత దేశే
జాగ్రత ఛిల తవ అవిచల మంగళ నతనయనే అనిమేషే।
దుఃస్వప్నే ఆతంకే రక్షా కరిలే అంకే.
స్నేహమయీ తుమి మాతా।

జనగణదుఃఖత్రాయక జయ హే భారతభాగ్యవిధాతా।
జయ హే, జయ హే, జయహే, జయ జయ జయ, జయహే॥
రాత్రి ప్రభాతిల, ఉదిల రవిచ్ఛవి పూర్వ ఉదయగిరి భాలే,

గాహే విహంగమ, పుణ్య, సమీరణ నవజీవనరస దాతే।
తవ కరుణారుణ - రాగే నిద్రిత భారత జాగే
తవ చరణేనత మాథా।

జయ జయ జయహే, జయ రాజేశ్వర, భారత భాగ్యవిధాతా।
జయ హే, జయ హే, జయ హే, జయ జయ జయ, జయ హే॥

# త్రిలింగదేశం మనదేనోయ్

త్రిలింగదేశం మనదేనోయ్
తెలుంగులంటే మనమేనోయ్....

మధురం మధురం మధురం మధురం
ఆంధ్రమ్మంటే అతి మధురం
దేశభాషలా తీరుల్లోకి
ఆంధ్రమ్మంటే అతిమధురం....
రాయలు మనవాడోయ్ - పండిత
రాయలు మనవాడోయ్
కలంతిక్కనా ఖడ్గతిక్కనా
గణపతిదేవులు మనవారోయ్....
అమరావతి నాగార్జునకొండా
సిద్ధహస్తులా శిల్పాలోయ్
మల్లినాథ కుమారిలభట్టులు
అందెవేసినా హస్తాలోయ్....
గోదావరి కృష్ణా
తుంగభద్ర పెన్నా
కావేరీ పంపా

శాతవాహనులు మన [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

కనిపెంచినవోయ్ తెలుంగుజాతిని
వినిపించినవోయ్ వీణానాదం...

ఓడలుకట్టేము - మింటికి
మేడలు కట్టేము
మున్నీరంతా ఏకరాసిగా
ముద్దరవేశాము...
సంతలలో వజ్రాలరాసులా
జలజల లాడినవీ
కుబేరతుల్యం మహదైశ్వర్యం
గొడుగుపట్టినాదీ...

కులుకులాడే తెలుంగుదేవికి
గంధాగరుధూపం;
కోకిలలాడే తెలుంగుకన్నెల
కిన్నెరలాలాపం
బలం గడించీ వెలుంగు నించే
తెలుంగుజండా "హుం"
తెలుంగుభేరీ "ఢాం"
గణగణ గణగణ
గణగణ గణగణ
తెలుంగుజయఘంటా
గణగణా గణాగణ
గణా గణా గణ
తెలుంగు జయఘంటా....
త్రిలింగదేశం మనదేనోయ్
తెలుంగులంటే మనమేనోయ్.

—కవిసామ్రాట్ పైడిపాటి

1952

కనిపెంచినవోయ్ తెలుంగుజాతిని
వినిపించినవోయ్ వీణానాదం...

ఒడలుకట్టేమూ - మింటికి
మేడలు కట్టేము-
మున్నీరంతా ఏకరాసిగా
ముద్దరవేశామూ...
సంతలలో వజ్రాలరాసులా
జలజల లాడినదీ
కుబేరతుల్యం మహోదైశ్వర్యం
గొడుగుపట్టినాదీ...

కలకలలాడే తెలుంగుదేవికి
గంధాగరుధూపం;
కిలకిలలాడే తెలుంగుకన్నెల
కిన్నెరలాలాపం
బలం గడించీ వెలుంగు నించే
తెలుంగుజండా "హుం"
తెలుంగుభేరీ "ధాం"
గణగణ గణగణ
గణగణ గణగణ
తెలుంగుజయహంటా
గణగణా గణా [illegible]
గణా గణా గణ
తెలుంగు జయఘంటా....
త్రిలింగదేశం మనదేనోయ్
తెలుంగులంటే మనమేనోయ్.

—కవిసామ్రాట్ పైడిపాటి

# రారాజు

అదుగదుగో
మారైతు రాజు
అతడె రా
రాజులకు రాజు
పచ్చనెత్తురు పోసి
పచ్చపైరెట్టి
పిచ్చి మారైతన్న
చచ్చిపోతుండినా,
పండినా పంటంత
ప్రాణి కోటులకెల్ల
పంచిపెట్టి తాను
పస్తు పడి యుంటాడు॥ అ॥
రాత్రిలో, చీకటో,
ఉరుములో, మెరుపులో
పిడుగు పలాగా తాను
పరుగు పెడుతుంటేను
పంచభూతాలెల్ల
బెదిరిపోతాయి,
మంచిగా రాజుతో
మసలు తుంటాయి.

# సృష్టికర్త

1. నీదిరా ఈలోక
మేలుకోరైతా!
నీదిరా సకలమ్ము
మేలుకోరైతా!

2. నీ ఎముకలో వృష్టి
నీ కండలో బలము
నీవేతి రుధిరమే
సృష్టి కాధారాలు నీ॥

నీకనుపులో జగతి
నిదుర పోతున్నాది
నీ చేతిలో సృష్టి
నిలిచి యున్నాదోయ్॥ నీ॥

ఏల శంకించేవు
ఏల చింతించేవు
సృష్టికర్తవు నీవు
సృష్టి భర్తవు నీవు

సృష్టి కొఱకే నీవు
సృష్టి యున్నావా?
సృష్టి నీకొఱకును
సృష్టి యున్నాదోయ్॥ నీ॥

1949. — వి. భాస్కర్

# జండా

(వందేమాతరంలో "పూలో పూలో" అనుమాదిరి)

జండా జండా జాతీయజండా అదుగో కనుడీ
త్రివర్ణములు ధరియించీ
స్వరాజ్యమునె ఘుదినెంచీ
స్వతంత్ర సమరము జరిపిన జండా     జండా॥

ఈ జండా క్రిందేగా
కస్తూరిమాతా ప్రాణం
స్వతంత్రం వీరబలిదానం
తుపాకి కాల్పుకి గుండెల్
ఫిరంగి పేల్పుకి కంపల్
బలి యిచ్చిరి మన భారతయోధుల్     జండా॥

గాంధి మహాత్ముని తలపూ
నీరజహ్వారుని పిలుపూ
స్వరాజ్య యోధుల గెలుపూ
సమస్త విశ్వము చాటినజండా     జండా॥

పర హృదయంబును చేరి
ధర్మనిరతికై పోరీ
విజయ విశృంఖల శంఖం
విశ్వవాణిపై విరిసిన జండా     జండా॥

— ~~[illegible]~~ భగవంతరావు

# రైతు జూడకపోతే

ఆగునా జీవాలు
సాగునా లోకాలు
రాజుగా మనపెంచి
రైతు జూడకపోతె
దేశాలు తలలెత్తునా
దాస్యపున్ పాశాలు తావీడునా? ౧.

ఆవు లంబాయనుచు
అరచు రైతులయిండ్ల
కళ్యాణ దేవతన్
కనుల జూడనినాడు
సౌభాగ్య మేతెంచునా? దేశమున్
సిరిసంపదలు నిల్చునా? ౨.

పిల్ల పైరులమీద
చల్ల తెమ్మరవీవ
గాంచి యానందించు
ఘనుని గాంచకపోతె
స్వచ్ఛనైజము గాంతువా
ప్రకృతిని
"సౌందర్యమునకు నిల్చునా?

పగలు రాతిరిలేక
పాటుపడు నా రైతు
కడగండ్లలన్ గాంచి
యాదరించకపోతె
రాజ్యమే యిలనిల్చునా
భూదేవి
భగ్నమైపోకుండునా?

పొలముగో రైతుండి
పొలికేక బెట్టగన్
జయభేరి మ్రోతలై
జగతి నిండకపోతె
వీరరక్తము పాఱునా?
ఎల్లెడల
ధీరత్వ మడుగంటదా?

— శెట్టిపల్లి

(1933లో [illegible]

# కర్షకా!

మరఫిరంగుల గుండ్లు
మార్మ్రోత లిడుచుండ
పటుబాణంబుల ఘోర
ప్రళయ తాండవమాడ
లోకంపు టాకలిగా కర్షకా!
ఏకాకివై దున్నితి!

పన్నుభారము శిరము
పగులగొట్టుచునుండ
వెన్నుకంటిన కడుపు
కన్నీరొలుక జేయ
శోకమే లేనట్టుగా కర్షకా!
ఏకాకివై దున్నితి!

కాల మొక్కటిగ కల
కాలముండగ బోదు
కారుచీకటి కదల
హోరూర కుంతుగా
కాంతిపుంజం బల్లదె కర్షకా
శాంతి సౌఖ్యము నీకగున్!!

— ఆచార్య (1934)

# మా రైతు

రైతుకష్టము తెరుగవలెనన్నా!
కష్టంబులెంచక రైతుకై పనిచేయవలెనన్నా! రై॥

రైతుకష్టముతెరుగజూసక. రైతుసంగతి నడయజాలక
రైతురైతని పెద్దపెట్టున అరచికేకలు వేసినంతనె!
రైతుబాధలు తీరిపోవన్నా
ఈ విధులతోనే రైతుహక్కులు ఊడిపడవన్నా!

1939 — కోట సోదర కవులు

# అడ్డేది! ఎదురేది!

రైతుల శక్తి కార్మిక శక్తి
దేశముక్తికి దివ్యతారకము
ఆకలిమంటకు అగ్నినిప్పురా — రైతు॥

కూలీరైతుల ఘోషలవిగోనా
కూలీపోవును రాజ్యాలన్నీ
పటాపంచలౌ వైభవమంతా — రైతు॥

రయితుక్రోధమూ కార్మికక్రోధము
ప్రళయతాండవము పూంజీదారులకు
జామీందారులకు సింహస్వప్నము — రైతు॥

కూలీరయితులు చేతులుముడిచిర
లోకాలన్నీ ఘోషిలిపోవును
దిక్కు-దిక్కునా ఆకలిమంటా
కోటీశ్వరులకు చక్రవర్తులకు — రైతు॥

రయితులప్రేమ కార్మికప్రేమ
విశ్వమంతటా అమృతవర్షమె
విరాజిల్లును దయాధర్మములు
విజయదుంధుభులు మారుమ్రోతలివి — రైతు॥

—శెట్టిపల్లి
(1935)

# కుశల ప్రశ్న

ఓ పల్లెటూరి పేదరైతా!
పిల్లమేకా చల్లంగున్నారా?

ఆరు గాలములు నీవు
అనేక మన్నే బ్రతుకుతావు
తీరనీవు తిండికేగా
చారెడైనా గంజిలేదా? ఓ॥

కార్చినట్టి నీరక్తమేగా
కాలువగ ప్రవహించపజేసి
కండచెంపీ పిండిపేసి
దండిగా పండిస్తవ వాకు? ఓ॥

కూలిపోయినావా బాబూ?
కోలుకోనె లేవయింకా
జాలిలేని దొరలునిన్ను
గాలమై పొడిచారబాబూ? ఓ॥

ఎండలోను వానలోను
అండగా నీ దండజేరి
ప్రాణమిచ్చీ పాటుబడెడీ
బసవన్నలే తోడునీకు ఓ॥

శోషాతను భూమాతను
ాలిసేటి పూజారివి
నకు మాలిన ధర్మమెంచే
ాతరై నారయ్య నీరు ఓ॥

ెండు పెండకు గుండె యెండ
ండితోలే బ్రతుకుతావు
రుల సేవకు పయనమైన
ర మేకుడవయ్యనీవు ఓ॥

ాలేరు నీపాలి బంధువు
ామాతనీ గుప్తధనము
వన్నలు నీ బంటులు
నీడా పైడికొండలు ఓ॥

ాలా? కల్లలెరుగదు
లా? పరమసాధువులు
ెటూరే స్వర్గముగ
తుకుతున్నా వయ్యనీవు ఓ॥

— ~~[illegible]~~ భగవంతరావు

# రైతు దండు ప్రబోధము

కర్షకులారా! రండురండిక నిరాదరులము కాపంకమిదటను
బాధల సహించి భావముడించి
సగలబడలి వెడగులవలె నుంటిమి
భాగ్యము వారిది బాధలు మనవని
తలంచుటలు తరతరములబారికే క॥

మనచే భాగ్యము మనమేకర్తలు
సాధించికడింది మగటిమిజూపగ
పేరులు[illegible]రా వెర్రులు మనమా
లెండు లెండింకను భీరులుగాకుడు. క॥

మనమందర మొక్కటియై నిలచిన
ఎవ్వరితరమా మనలనాపగను
స్వతంత్రమనునది జన్మహక్కుగా
దానిచెంద యీదినమే సుదినము. క॥

సత్వరంబుగా రైతురాజ్యమును
స్థాపింతము మన హిందూదేశమున
రైతురాజ్యమను రమణీమణినే
సేవించుట బహు శ్రేయోదాయము క॥

—పి. తిమ్మారెడ్డి
(1935)

# కార్మిక కర్షక ప్రజారాజ్యమును

## కల్పించెదోయ్ స్వాతంత్ర్యమందున

కూలీల్లారా? రైతుల్లారా?
డిక్టేటర్ల - నిరంకుశత్వము
అధికారాంధుల - అక్రమ చర్యలు
జమీందారుల - సంపదంధత
శ్రమజీవులు - తలలెత్తే వరకే
రక్తపిపాసుల - రక్కస కృత్యాల్
భూమీ ధవుల - పశుప్రవృత్తి
కోటీశ్వరుల - క్రూర పద్ధతి
శ్రామికజీవులు - లేచే వరకే

—శెట్టిపల్లి (1936)

# జయభేరి

జయభేరి మ్రోగింది ఓటీదరైతా
జయగేయములపాడ సాగిరమ్మింకా. జయ॥

రైతుకొంపలుదీయ రాజులంతాగూడి
ఆలోచనలుచేస్తే అణచివేతామని. జయ॥

కర్షకులు గెల్చారు కదనరంగమునందు
భరత విద్వేషులు పారిపోయారంచు జయ॥

—శెట్టిపల్లి (1937)

# వో రైతురాజా

ఉ॥ రపంటావేల వోరైతురాజా
ఎలుగెత్తి నీహక్కు లెరిగింపలేవా?
ఎలుగెత్తి నీశక్తి నెరిగింపలేవా?
పొట్టకన్నములేక కట్టపుట్టములేక
ఎముకలరిగేటట్టు లెన్నాళ్లు కష్టింతు
నీకుటుంబవ్యయమ్మె కష్టమైపోవ
యీశిస్తుభారమ్ము నెట్లుమోసెదవోయి ఉ॥

యింటికడ్డముపడి యేడ్చుబిడ్డలగతి
తలపోసి పిలపించు కులకాంత గనియైన
నాగేటికర్రుగాని నాహక్కులిమ్మనుచు
ఎలుగెత్తి నీగోడు నెరిగింపలేవా. ఉ॥

ఈదేశ మీభూము లీమేడ లీసుఖాల్
అన్నియును నీపాటునకు మారురూపులే
నీవు నాగలిబట్టి నేలదున్నుటచేత
పెగురుచూసున్నారు యీలక్ష్మిపుత్రులు ఉ॥

ఏవాడిబురదనో ఏవాడిముండ్లనో
పలుకష్టములుబడి పంట పండిస్తావు
పడుపునిండాకూడు కాన్పించదేమి
నీకష్టములకింక నియమంబులేదా. ఉ॥

—శెట్టిపల్లి
(1935)

లెండు భారత రైతుల్లారా
లెండి మేల్కొనండి పదండి లెం॥
ఉండలేమీ దాస్యగాథలిక్
ఒక్క గడియే కాశీలెండిక లెం॥
కొండలన్నీ కొంగ్రచేసి
అడవులన్నీ పుడుబూజేసీ
చవిటభూమీ చదునూజేసీ
బాటె దండలికేసి నోచరు లెం॥
హలముబట్టీ పొలముదున్నీ
అర్ధరాతిరి యెడ్లమేపీ
మండుటెండలా రక్తంమాంసం
పిండుతున్నా తిండిలేదా? లెం॥
కానగడచీ వానతడిసీ
మేనచెమటలు కారగదున్నీ
యేనుపందుల కప్పగించీ
యెన్నినాళ్ళిక పస్తుంటారు లెం॥
కటికి చీకటి క్రమ్ముచున్నా
కాలమేఘా లురుముచున్నా
కాలుపడచీ కన్నుమూసి
నీలేలేదిక విశ్రమింతురా లెం॥
పాడిసూపూ పంటపొలముం
తోడునీ దనుకున్నావకటా
పాడిలెదు పంటలేదు
యేడుగడచే దెట్టాలేటిక లెం॥
మంచునీటికి తడిసి
మనసు మాద్యాలో పడినావా
మించినీమొక్క రైతుకాంగ్రెసు
మేలుకొల్పున కైనాలెండిక లెం॥
యుక్తిగలదా శక్తిగలదా
ముక్తిదెరిగీ ముందుకువస్తే
రైతుసంఘముల పరుల సృజించే
రాత మీనుదు టెవ్వరు వ్రాసిరి లెం॥
కష్టపసు వర్గాలతోడా
కాంగిరేసున జేరీనిలచీ
భరత జాతికి పేదజాతికి
పారతంత్ర్యం పోద్రోలాలి లెం॥

— వేజండ్ల (1948)

ఒకచెయి మేడిమీదమరియొక్కకరం[illegible]గ దానముం పు
పాయకయిడి ధాన్యరాసుల నయం[illegible]గూర్చుడు నిచ్చుచుండు క
ర్షకునకు సాటియెవ్వరు ధరాతలమం[illegible]నుండ చండి
యోపికయు బ్రజానురాగమును పెం[illegible]ప్రహించినయేని యెల్లరన్.

(పాడిపంటలనుండి)

## నీ నాగలియె నీ కార్ముకము

ముందరంజనువేసి, ముందుగా నీశక్తి
అందరకు జూపగా లేలెమ్ము
అందమైనట్టి యీ ధరణీతలము నీదు
అరచేతిలోనుండు గారమ్ము.
పన్నభారము నెత్తి పగులగొట్టుచునుంత
మిన్నకుంటి విదల భయమేమి.
వెయ్యారు విధములను వెలయు నీ హక్కులను
వేవేగదెల్పంగ రావేమి!
పడరానిపాట్లను, పడియున్న యాకాల పద్ధ
తంతయుబోయె లేవయ్యా!
కన్నీరుగార్చెడి కాలమంతయుబోయె,
కర్షకా యిక మేలుకోవయా!
నీ నాగలియె నీకు, నిజమైన కార్ముకము
నీ దున్నలేనీకు గుర్రాలు!
నీ గుర్రములబూని నీ కార్ముకముబట్టి
నీకు జడియవె యెల్లలోకాలు,

ముం॥

— అప్పారావు, వాహా
(935)

# కలడో లేడో

సన్యాసమూడనయ్యో
సర్వేశుడుంటేడ
కొందరు కోట్లతో
కులకగనేలా?
ఎందరో కూటికి
కుందగ నేలా?

ప్రేమమూర్తియౌ
ప్రభుడొకడుంటేడ
ద్వేషాలేనోట్ల
పెరుగగనేలా?
రక్తపుటేరులు
పొంగగనేలా?

కరుణానిధియౌ
పరమేశుడుంటేడ
క్రౌర్యముజగతిని
ఏలగ నేల?
శాంతమాధూళిని
దొర్లగనేల?

దీనరక్షుడౌ
దేవుడెడుంటేడ
దిక్కుదిక్కునా
దైన్యంబేలా?
తల్లిబిడ్డలకు
ఎడబాటేలా?

— నార్ల వెంకటేశ్వరరావు

ఏటిలంకల మేతమేసే - పూతగిల్లిన జోడుగిత్తల
పైడినాగటి కఱ్ఱులోజీ - వాలజీవితముండెనే
మన్నరా ఈ తెలుగుభూమిని - తొలకరించిన పుణ్యభూమిని
కరువులేని స్వర్గరాజ్యపు - దొరవునీవమ్మోదపురా

(ఆంధ్ర సర్వస్వం నుంచి)

ఆరైతు యీరైతు యేర్వాకరోజుల్లొ
సాగిపోయినరీతి సాగిపోదాము
స్వాతంత్ర్యభూమికే సాగిపోదాము
ఆకోడె యీకోడె ఒకాడినేకపై
చాలుదున్నినరీతి పాలుగొందామా
పాలుగొని మనదేశ మేలుకొందాము
ఆమూపు యీమూపు లదపిపేర్చి పోసి
దొడ్డినొకటైనట్లు దోగాడుదామా
గోరికాంగ్రెసులోనె మూగియుందామా
పరియమన్నైరైతు విత్తులేసేకూలి
కలిసి పనిచేయుటను తలచుకొందామా
తలచుకొని కాంగ్రెసున కలసియుందాము
నాగేటితో రైతు నాటుమొక్కతో కూలి
శ్రమపంచుకున్నట్టి క్రమమెంచుదామా
శ్రామిక ప్రజారాజ్య భూమినుంచాము
బంతితోలే రైతు దంతె తీసేకూలి
పాలికేక నొకగొంతు కలిపించుదామా
కలిపి స్వాతంత్ర్యంబు నాలికించుదామా!

— నేజండ్ల వెంకటసుబ్బయ్య
(14-9-1)

తనయుల్ పెక్కురు లేరె ఆంధ్రికినిన్ దాపించి చేసాపిరా
తనయా! ఒక్కడవీవె నా సుతుడవ; సద్ధర్మంబు గాపాడితే;
ఘనదారిద్ర్యలు దమ్ములన్ గనవె; సౌఖ్యశ్రీల జేకూర్పవే
యను; నో హాలికచంద్ర! చాటుము స్వంతత్రైశ్వర్య సూత్రంబులన్.

— గుమ్మలూరు సత్యనారాయణ
("పాడిపంటల నుండి")

# రైతు

పుట్టినప్పటినుండి
ఓ రైతా
పొలములో సమసేవు
ఓ రైతా
నెత్తురోడుస్తావు
ఓ రైతా
నిండ పండిస్తావు
ఓ రైతా!
చేలలో ధాన్యంబు చేలోనె ధనికునకు
ఒప్పగించీ పోదువా రైతా ఒట్టిచేతులతోనె ఓ రైతా పు॥

ఏడాది పొడుగునా
ఎండ వానలకోర్చి
కండలన్ని కరుగ
కష్టించి నందుకూ
కలిగినట్టి ఫలము ఓ రైతా!
కానరాదేమోయి ఓ రైతా!! పు॥

పూర్వ కర్మాలనీ
పూర్వపుణ్యాలనీ
నీకష్ట ఫలమెల్ల
రేకమై దోచారు
ఊరకుంటావేల ఓ రైతా!
నీ హక్కు నెఱుగవా ఓ రైతా పు॥

లేవోయి లేవోయి ఓ రైతా!
కండ్లు విప్పాలోయ్ ఓ రైతా!
గాంధిదేవుండదే కర్మవీరుండుగా
కష్టజీవులకెల్ల కర్తవ్యముం దెల్పి
ఉద్ధరింపగ వచ్చెనో రైతా!
సిద్ధమై రావోయి ఓ రైతా పు॥

—నిమ్మగడ్డ రామకోటేశ్వరరావు(1949

## శ్రమైకరూపం

మ॥ పగలెల్లన్ పనిచేసి కష్టపడితిన్, ప్రాణంబులర్పించితిన్
నగజాతైనను కూడుచేకుఱదుగా; సాయంత్రమౌ రాత్రిగా?
మగనాలిన్ పసిపాపలన్ జగతినే మార్గంబునన్ సాకగా
నగునంచున్ విలపించు కూలిజనుడా పాపం? ఎట్టి దుష్కాలమో?

— కే. వెం. రాఘవఅయ్యంగారు
1935.

'హాలిక వైభవము'

నాగలి చేబట్టి నడుము బిగగట్టి
దున్నిన మీకీర్తి సన్నగిలదు
ఎరువు తట్టలునెత్తి నెత్తిన మాత్రాన
నలుగురు మిముజూచి నవ్వబోరు
పారవగైరాల పనిపాట్లు చేయంగ
పదిమందిలో పేరు భంగపడదు
మట్టిలో నడుగెట్టి మడికట్టి యూడ్చంగ
పరువు మర్యాదలు పాడుగావు
పరమ స్వాతంత్ర జీవనోపాధి యిట్టి
కర్షకావృత్తియే కడు హర్షమనుచు
పోతనామాత్యుడు నాడు పలుకలేదె
మనన జేయుము సోదరా మఱువబోకు

— జనాబ్ మహమ్మద్ జైనుల్ ఆబెదీన్ గారు

(పాడిపంటలనుండి)

# కాపుల కష్టాలు

సీ. ఒండెలతోడఁ బాల్పిండుదుగాని నీ
కంచములోనికి గంజిసిక్కె
కొండంత నుసుపత్తి పండింతుగాని నీ
కాయంబు మూయంగ గప్పడంబె.
పలుపుట్ల పెడ్లగాదెల నింపుగాని నీ
క్షుద్బాధ నడఁగింపఁ జోళ్ల జావె
కమ్మని శకముల్గాయింతుగాని నీ
కూరకై కటికి సంబారు పోతుమె

తే. ఏమని వచింతు నీ బాములెల్లఁ దడని
కడుపు చుఱ్ఱుమ్మెలు వాఱు నీకథలు విన్న
నిన్ను మఱచిందొర లయో! నేఁటికెట్టి
చెట్టసను ముట్టడించెరా సేద్యగాఁడ.

సీ. పెద్దవడ్డీలొడ్డిపీల్చె నీ రక్తంబు
చట్టుగాగుండియ సాహుకారు
లంచంబు నాసించి కించిత్తు నీతిలే
కధికారి నీకూటికడ్డు దగిలె
బన్నంబెఱింగి నీపంట నల్పక్రియం
దిబ్బిబంట్లకు నెత్తెమ్మ్యకటికి
దారుణంబగు పన్నుదయమాలి విధియించి
కటకటా! నృపతి నీకడుపుమాడ్చె

తే. ఇన్నిరీతుల నిసొమ్ము తిన్నవారె
చూచుచున్నారు నిను గడ్డిపోచవోలె
లేదొకో ధర్మమున్నిపై లేశమేని
సరసగుణరత్నహార కర్షక కుమార.

సీ. సుక్షేత్రములు దయాశూన్యులై పీడించు
ఋణదాతలకు సమర్పింపవలసె
ఇల్లాలి మెడలోని నల్లపూసయు వెచ్చ
పెట్టి పన్నులపాలఁ బెట్టవలసె
కడుపు కక్కుఱితికై గతిలేక పశుకోటి
మెల్లమెల్లన విక్రయింపవలసె
దినవెచ్చమునకునై తెచ్చు బాకీలకై
కొంపతాకట్టులో ముంచవలసె
తే. ధరలుపడియె, సేద్యంబు తక్కువాయె
శిస్తు మెండాయె నింకేమి సేయుదోయి
నిర్జనారణ్యమే నీకు నెలవటోయి
కర్షకా, యిదియేనాఁటి కలుషమోయి.

సీ. సంఘశక్తి నెఱింగి జనపదంబులనెల్ల
రైతుకూటంబు లేర్పరుపవయ్య
నీ గౌరవము నెంచి నీ సేవ బాటించి
తలయెత్తి దీనతం దలపవయ్య
వెరపుదవ్వగ జోపిదొరల పజ్జకుజేరి
నీ గోడునెల్ల విన్పింపవయ్య
నీ మేలుగోరి నీ నేతలిచ్చు తురాయి
పూదండవలె దలంబూనవయ్య
తే. సాటిదేశాల కాపుల జాడలరసి
నేడు నీకర్జమెద్దియో సూడవయ్య
ఉమ్మలిక లెల్లకాలంబు నుండబోవు
చింతపడకయ్య! భారత క్షేత్రజీవి.

— తుమ్మల సీతారామమూర్తి
(1934)

## ఆర్పుగవల డెఫారెస్టు కస్తి

రైతు కాంగ్రెసుల - బాదుకొల్పుచు
రైతులశక్తిని - రచ్చకుదెచ్చుచు
అర్పుగవలచె - అడపులబాధలు
ఫారెస్టుకస్తిని - బాపగవలదె. ఆ॥
ఆవుల తిప్పల - నారయలేము
గొడ్రల మూర్తుల - గూల్చెనా మదిని
జీవధనంబులు - జీర్ణము బొందెను. ఆ॥
శవములబోలి - శల్యంబులతో
నడుగిడజాలక - తడబడుచున్నవి
మృతజీవులవలె - మనుచున్నవె. ఆ॥
పోషణజేసే - మార్గము దెలియక
రాలిపోయెడు - వానిని జూచి
రాల్చుచుంటివి - కన్నులనీరు ఆ॥

—ఉ. వెంకటకృష్ణయ్య (1935)

## కావాలి! కావాలి!

[illegible]సాదల నిరుపేద జీవనము
కర్షక జనావళి కరుణ జీవనము
కార్మిక సంఘాల కష్టజీవనము
తనచేతి కుంచలో దనరారునట్లు
కటిక గుండెలనైన కరిగించునట్లు
రచియించు చిత్రకారకులు కావాలి,
రాణించు చిత్రకారకులు కావాలి,
భావిభారతదేశ భాగ్యోదయమునకు
కావాలి! కావాలి! కావాలి! నేడు.

భారతజాతికి కాంగ్రెసు హితమే పావన మంత్రమురా
జననదేశం స్వతంత్ర్యమందే పథకం బడియేరా భారత॥

పావనమీ నీ భారతదేశపు పౌరుల గనుమనెరా
సేవాధర్మం జీవన్ముక్తి సేవింపగమనెరా భారత॥

సర్వమతంబుల సమతాధర్మం సాధింపగదోయీ
కులమత కల్పన కుళ్లనాటికి ఫలమేలేదోయీ భారత॥

మాలలు నీ యభిమానులు దీనుల నాలోకింపుమురా
అస్పృశ్యత పిశాచాచారంబును అంతము చేయుమురా భారత॥

భారత జాతికి పానపిశాచం దూరము గానవలెరా
పానముజూదం మానం మెరుగని దీనుల జేయునురా భారత॥

ఆర్థిక సమతావర్ధన యంత్రం బారాట్నము గనరా
భారత స్వరాజ్య దీక్షావస్త్రం పాటింపుము లేరా భారత॥
గ్రామపరిశ్రమలే మన బీదల నోముల ఫలములురా
ఖాదీ గౌరవ సాధనమిందే కలదని యెరుగుమురా భారత॥

కుళ్ళిన చెత్తల కుప్పల కంపున ఘోరవ్యాధులురా
పల్లెలజేరీ పరిశుభ్రతకై పనిజేయగ వలెరా భారత॥
జాతిదాస్య విద్యాతిరుమంత్రపు నీతినిబడిగనరా
నూతన విద్యా విధానమందున జాతిని గనుగొనరా భారత॥
ప్రయోజన విద్యాబోధనమే స్వరాజ్య సాధనరా
అయోమయంలో భారతజాతికి ఆధారం బిదెరా భారత॥
భారత నారీమణుల పరిస్థితు లారయవలె లేరా
వారిని మనతో సమానరీతిగ తీర్చి మనవలెరా భారత॥
ఆహారము నీరము వాయువులం దశుచిని గనుగొనరా
ఆరోగ్యమె భాగ్యంబదినీ సేవారాధన మనరా భారత॥

దేశభాష నిర్దేశం బేమన గాశా కిరణమురా
ఏకభాషతో హిందూస్థాని లోకమె శరణమురా భారత॥

మాతృభాషలో మధురంబెరుగని మనుజుల గనుగొనరా
మాతృభాషనీ మాతృసమానం బని బోధింపుమురా భారత॥

ఆర్థికసమతా సిద్ధాంతణ సత్యాహింసల గనగా
స్వార్థత్యాగము నీసులపరమై వర్ధిల్లగవలెరా భారత॥

రైతుకూలీ కాంగ్రెసులు విద్యార్థిరమణుల కాంగ్రెసులూ
రైతుకూలీ ప్రజారాజ్య నిర్మాణ మునర్పుమురా భారత॥

కర్మవీరులారా నిర్మాణమె కదలించును జాతిన్
మర్మములేదీ మార్గములోనే మనస్వరాజ్య గీతీ జ్యోతీ భారత॥

—వేజండ్ల,

# మాకు వద్దోయ్, మాకు వొద్దోయ్.

హెచ్చుతగ్గుల-దొంగకల్పన
చచ్చుసంఘం-యింకమీదను
మాకువద్దోయ్-మాకువద్దోయ్.
చదువుసామిని-నీవు హెచ్చని
చదువుయెరుగవు-నీవు చచ్చని
రంగుయెక్కువ-నీవుపెద్దని
కులంతక్కువ-నీవుకొద్దని. హెచ్చు

యెండవానల-యెంతితడిసీ
పిండినెత్తుట-పంటబెట్టి మా
పంటనే-తెగదింటుమళ్లీ
నీవు నీగ్రో-నీవు మాలని
నిర్ణయించే-యెక్కువేలిక హెచ్చు.

మనిషి మనిషి-మధ్యనల్చి
మాయవాదం-మతంకూర్చి
సహజబంధం-సోదరత్వం
నెత్తురొలుక-నరికివేసే హెచ్చు.

—ముద్దుకృష్ణ
1934

# భూదేవీ, మన భూదేవి

పేదసాదల భేదము లేక
పాడిపంటల ప్రేమతో నొసగి
చిన్నపాపల బ్రోచెడు తల్లీ భూదేవీ॥

పాపపుణ్యముల భారంబనకను
సర్వజనులను సమతా దృష్టితో
కన్నతల్లివలె కాచెడుదేవీ భూదేవీ॥

కష్టపడినసూ కడుపు నిండకా
కర్షకులెల్లరు క్షోభింసంగ
సౌఖ్యముకల్గునె సాకెడు తల్లికి భూదేవీ॥

పంక్తిభుక్తములు సర్వము మావని
పాడిపంటలకు ప్రభువులు మేమని
కష్టపడుటయే కర్షక విధియని
సౌఖ్యము మరిగి సోమరులైన
ధనికదాసుల దగ్ధముచేయదే భూదేవీ॥

సిరిసంపదలకు పెట్టిపుట్టితని
సౌఖ్యజీవనమె (తన) జన్మహక్కని
పరులందరు తన బానిసలంచును
పేదలందరిని పీల్చివేసెడి
భోగలాలసుని భగ్నము సేయదే భూదేవీ॥

కష్టజీవుల కడుపులగొట్టి
కార్మికులెల్లర కాల్చివేసియు
రాక్షసత్వమున రాజ్యములేలెడి
క్రూరమానసుల నణచివేయదే భూదేవీ॥

పాగంబిట్టుల పెరిగిపోవగా
దేశమంతయు దుష్టులమయమువ
గర్భమునంతా బ్రద్దలు చేసుకు
మానవాధనుల మ్రింగివేయకను
సౌఖ్యం గలిగి మెదలకుంటునే ॥భూదేవీ॥

నాశ్వ... (1928)

## రైతు ఆలాపనం

పొద్దున్నె లేస్తాము, సద్దికడితింటాము,
ఎడ్లన్నుతోలూక, సేద్దానికెడతాము,
కూలీనాలీజేసి కష్టించెదముగాని
మనకష్టములకేల అంతులేదోయీ !

దారిద్ర్యజీవులై దాసానుదాసులై
జీవచ్ఛవముపోలెధరను బ్రతుకుటకంటె
జాతిజండానెత్తి స్వాతంత్ర్యసమరమున
స్వారాజ్యమునుపొంది సౌఖ్యమందూదాము.

కూలీల కష్టాలు సమసిపోవాలంటె
రైతుల బాధలు అంతమొందాలంటె
సామ్రాజ్యవాదాన్ని ధనికవాదాన్నంత
కనికరింపకమనము కథతేర్చవలెనోయి

రైతుకూలీ ప్రజారాజ్యమును స్థాపించి
పాతసిద్ధాంతాలు పారదోలినమీద
కలిమిలేములు సమము కష్టసుఖములు సమము
ఆనందజీవులై సౌఖ్యమందూదాము

— కే. వి. రామకృష్ణారెడ్డి. (1938)

# అన్యాయకాలము

అన్యాయకాలంబు, దాపురించిందిపుడు, అందరము
మేలుకోవాలండి
మాన్యాలు, భోగాలు, మనుజులందరికబ్బు మార్గాలు
వెలకాలి రారండి. అ॥

ఏటిపోడుగునగున్ని యెరుపేసి నీరెట్టి నార్చి
పండించేది మనవంతా
గోలుసేయుచు బూతుకూతలనుమాసి
తలకొట్టికానిపోవుటింకాకరాంతా అ॥

కూలిచాలక కడుపుమాడుతూ గుహలలో
కుందుతూ కుళ్ళడము మనవంతా?
గాలిమేడలలోను కమ్మతావులలోను
గర్వముగ భోగమింకాకరాంతా? అ॥

— గరిమెళ్ల సత్యనారాయణ
(1935)

# భక్తవరులకు ముక్తియా!

ధర్మసంస్థల ధనము మ్రింగియు
లెక్కజెప్పగ నిక్కుచుండియు
అడిగినంతనె హరిహరీయను
భక్తవరులకు ముక్తియా?
కూలివారల కూలినివ్వక
మాడువారల మాడ్చుచుండియు
రాతిరాతికి రామరామను
భక్తవరులకు ముక్తియా?

(ముక్తినుంచి)

# రైతు జాతి

తాత తాతలనాటినుంచీ
రీతిరీతుల మానవులనూ
చేతిమీదుగ పెంచిదించిన
జాతి నాదేనోయ్!

దేవుడంటూ దెయ్యమంటూ
చావుకబురు లెవేవొజెప్ప
శీవితో గూర్చుండ పురోహిత
జీవినేగానోయ్!

దేవునంశతొ జన్మమెత్తిన
జీవినంటూ బీదజనులను
చావగొట్టుచు రాజ్యమేలే
ఘూనిఘడగానోయ్!

రైతుదే యీరాజ్యమంతా
కూలిదే యీ రాజ్యమంతా
ప్రజానీకమె హక్కుదారులు
రాజ్యమున కిపుడోయ్!

—గొట్టిపాటి. (1936)

భిన్నరూపములెత్తవలదే - ఓ మతమ
భిన్నముగ మముచేయవలదే? ॥భిన్న॥

కష్టాలు అనుభవించామె - ఇపుడు
కలవరము తెలిసికున్నామే॥
కలసిమెలసి యుండెదామే - ఇంక
కాకులెల్లను మెలగుతామె॥ భిన్న॥

ఆగారమును మార్చుకొనుమా - లేకున్న
అగచాట్లు మేము పడగలమా
అన్యులము యెప్పుడును కామే - మేము
అందరము అన్నదమ్ములమె॥ భిన్న॥

ఒక్కచోటను పుట్టినామే - మాకు
ఒక్కమ్మ ఒక్కయ్య యేనె
ఒక్కచోటను పెరిగినామే - మేము
ఒక్కచోటికె పోయెదామె॥ భిన్న॥ (1935)

# కన్నీరు

కూలివాళ్ళమని
మాలవాళ్ళమని
తూలనాడిమమ్మ
కూలదీస్తేమాకు
కన్నీరు మానుంచి
కడవలై కారింది !

పొలము పనులచేసి
మొలకలెన్నో పెంచి
వెలలేని ఫలమెంతో
కొలతలేకను దీస్తె
చాలగాతిని మీరు
చీలదీస్తేమమ్మ, కన్నీరు.

కసవు చాలాతచ్చి
పసుల నెన్నిటొ పెంచి
మసకలేని పాలుమీ
కొసమనితెస్తే
రుసరుసలు పడితాగి
కసురుతుంటేమమ్మ, కన్నీరు.

చదువుశాలలు మేము
పొదుపుగా కట్టేసి
అదురు బెదురూ లేక
ముదముతో మీకిస్తే
చదువులన్నీ చదివి
చవటలమముచేస్తే, కన్నీరు.

ఎత్తుమిద్దెల్లోన
మత్తుగ మిము మేపి
మెత్తపాన్పులపైన
చిత్తమొప్పగ పెడితె
పిత్తబలసిమమ్మ
ఎత్తిపొడిసితేనూ, కన్నీరు.

—కృపాలనీ

# కర్షకావళి యేకమైతే?

(శ్రామిక)

శ్రామికావళి యేకమైతే, సంపదేమి తరుగురా
కర్షకావళిలోన బలిమీ, కాలమందున నుండెరా
కూలివాండ్లలోన బలమీ, కాలమందుననుండెరా
కర్షకులమైనట్టి మనకూ, ఫలములెందుకు తెలుపరా
~~కూలివాండ్లమైన మనకూ, ఫలములెందుకు తెలుపరా~~
కర్షకులమైనట్టి మనమూ, కలసియుండుము సోదరా
~~కూలివాండ్లమైన మనమూ కూడియుండుము సోదరా~~

అన్నా శ్రామికు లేకముకావలెరా

ఎండ వానల కోర్చి మనమూ కండలను కరిగించియూ
దండిగా రకరకములైన, ధాన్యముల పండిస్తిమీ
పండిన పంటంత ~~[illegible]~~, షావుకారులకు దెచ్చిస్తిమి
తిండిలేకను చెట్టుగుట్టలు, తిరుగుతూ మనముంటిమీ అన్నా॥

(బస్తీ)
కష్టపడి యీ మేడలన్నీ, కట్టినది మనమేగదా
కష్టపడి యీఫ్యాక్టరీలు, కట్టివారల కిస్తిమీ
కష్టజీవులమైన మనకూ, గుడిసెలే గతియాయెరా
కష్టపడి పనిచేయుచున్నను, కడుపునిండుటలేదురా అన్నా॥

ధనము ధాన్యము తరుగనంతా, దేశమందున నుండరా
తినుటకున్నప్పటికి దానికి, దూరమైపోయాముర
~~ధనికులే యీసంపదంతయు, అనుభవించుచుయేలరా~~
తినుటకన్నములేని మనకూ, ~~దానిలో హక్కుండిరా~~
~~సమ్మెతో స్వాతంత్ర్యరాజ్యము, స్థాపనము చేయుద్దురా~~ అన్నా॥

# యువజన ప్రబోధము

యువజనులారా లేలెండీ,
యువకుల్లారా రా రండీ,
యువతీమణులందరు కూడి
స్వాతంత్ర్యమందున నడువండీ. యు॥

ఉత్సాహముతో, ఉల్లాసముతో,
ఉద్రేకముతో, వేడిరక్తముతో,
వీరుల, ధీరుల, విజయోత్సాహులు,
రా రండోయీ, లే లెండోయ్. యు॥

పోతనకాలపు పౌరుషమేదీ?
రాయలకాలపు శౌర్యంబేది?
జగముల నేలెడు, భారతజననీ
దాస్యబంధముల తరింపజేయగ. యు॥

పేదల బీదల, కూలీ రైతుల
కష్టనష్టముల కడతేర్చంగా,
దారిద్రంబును రూపుమాపగను
సౌభాగ్యంబుల పెంపొందింపగ. యు॥

దేహదార్ఢ్యమును, మనోబలంబును,
ధైర్యశౌర్యములు కార్యదీక్షయును
మీయందేయవి నిండియుండెగా
దేశమాతకై పోరుసల్పుడీల. యు॥

భారతదేశ ప్రతిభ నిల్పగను,
మతములనన్నిటి మంత్ర గల్పగను,

అసమానత్వము సంతరింపగను,
అక్రమ మెల్లెడ నాటి పెట్టగను. యు॥

కష్టనష్టములు కనిపించకనె
కొత్త సంఘమును కోరి సృజింప
సహనాహాసముతో నడుపుటే ముందుకు
భ్రాతృభావముతో బోధించగలము. యు॥

ఎగరేయండోయ్ రైతుల జండా,
~~పాడండోయ్ రైతు పాటలను,~~
~~జపించండోయ్~~ రైతు మంత్రముల
~~అర్పించండోయ్ ధనమానాంధులను.~~ యు॥
మీ ధైర్యములను పురికొల్పండి
మీ శౌర్యములను మెలిపించండి,
~~సమతాదృష్టిని ప్రసాదింపగల~~
~~స్వాతీయజండా నెగిరించండి.~~ యు॥

ఆర్థిక స్వరాజ్య మబ్బాలంటే
పేదల బాధలు తీరాలంటే
~~అస్పృశ్యత పోవాలంటే~~
~~అప్పులబాధలు తొలగాలంటే~~ యు॥

రయితు కాంగ్రెసులు కూలి కాంగ్రెసులు
దేశమెల్లెడల స్థాపింపాలె.
సమత్వ మొసగెడు సామ్యవాదమును
నవతత్వమునదె ప్రబోధింపవలె. యు॥

కే. వి. రామక్రిష్ణ శర్మ, బి. యల్.
(1939)

# అంటరానోడు

అంటరానోడివోయ్ - అవలకు పొమ్మంచు
కంటగించే పాప - కర్మలింటినుండ
అంటుదోసము పోవునా - సోదరా
ఆనందమే చిక్కునా అంట॥

పవలు రాత్రులనక - బండచాకిరిచేసి
పాలు మాలినరోజు - పస్తుండుటేగాని
పట్టెడన్నము చిక్కునా - సోదరా
ప్రాణంబులే నిల్చునా అంట॥

దాన ధర్మములంచు - తలలు మార్చుటేగాని
ప్రాణి పోయసగోత - పారేసే దిక్కేది
కాని డబ్బేయిత్తుగా - సోదరా
కనికరం బొకటున్నదా అంట॥

బంధ కవికేసరి
—పత్తిగొడుపు రాఘవరాజు

సీ॥ హరిజనసోదరా, అలసింపకనీవు
పసుగుపరుగున ముందు, కురుకుమయ్య
నీవు చేయుచునున్న, నిరుపమ సేవయే
అగ్ర సోదరులకు, అండయయ్య
ఎండవానలలోన, ఎంత చేసినగాని
నీ కాయకష్టంబు, నీయరయ్య
నీ యాలుబిడ్డలు, నిలువనీడయెలేక
కష్టాలలో మున్గి, క్రాలరయ్య

వారి జూచిన నీకింక, ఓర్మియేడ
నె తెలివితేటలన్నియు, నెనరుజూపి
హరిజనుల నెల్లనీవేగ, ఐక్యపరచి
ముందుకురుకుము సోదరా, ముదముమీర.

—శిల్లారాజులు రెడ్డి

# కూలోడు

సీ. పవలు రాత్రులు కష్టపడి రక్తమూడ్చిన
మితిలేని యజమాని మెప్పులేదు
తనఆలి మెడలోని తాళిదీయరుణదాత
తనివి దీరని అప్పుదప్పబోదు
తలఖారమున నున్న తరిని గ్రుక్కెడు గంజి
గాచు ఆస్తులనోము నోచలేదు
సంధిదోషముగల్గి చావ సిద్ధంబైన
మద్ది దాక్టరు చేతిమాత్రరాదు

తే. గీ. ప్రాత సిద్ధాంతముల మీరి పయనమైన
సంఘశక్తులు వెలిబెట్టి సంహరించు
కూలితమ్ముడు బ్రతికిన గొప్పయేమి
కవుల కలము ధనికుల కాళ్లబట్టె

బంధ కవికేసిరి

—పత్తిగొడుపు రాఘవరాజు

# ఓటు పాట

రైతుకే ఓటివ్వవలెనన్నా ! నీ కష్టసుఖములు
రైతుప్రతినిధె చెప్పగలడన్నా !
రైతుసని ఓట్లడిగితీసుక రైతుకొంపల గూల్చువట్లను నీతి
గాదను జ్ఞానమునని గోతిలోపల ద్రోయకుండెడు . రైతు.

వరికొంకలు లేనియూళ్ళన్నా ! మన పల్లెకొంపలు
దమ్మిడీకి పనికిరావన్నా !
వరికొంకలు లేకధాన్యపు ధరలుతగ్గియు పంటపాడై
తేరికొనుటకు శక్తినా దారిరైతుకు తెన్నుజూపే రైతు.

శిస్తుభారము హెచ్చెగదరన్నా ! పండెల్ల పూడ్చిన
శిస్తుమట్టుకే లోటుగదరన్నా !
శిస్తుభారము హెచ్చెరయితుల చిక్కులెల్ల మిన్నుముట్టె
కస్తిహెచ్చెను ద్రవ్యమునకీ కష్టమును దీర్చేటియోధుడు రైతు.

విందుతిండికి పొంగవలదన్నా ఒకపూటతిండే
పొందుఆకలి తీరుపెట్లన్నా !
విందుతిండితో మోసపోయి మంచమోసపు ఓట్లనిచ్చిఅందు
లోపము దెలిసి వెనుక పంచలాభము లేదునిజమగు రైతు.

మంచిచెడ్డలు నరయవలెనన్నా ! లోకమ్మునదపక్తి
కొంచమైనను తెలియవలెనన్నా
మంచిచెడ్డల జోలిపూని వంచెనచె నీ కడుపునింపిన
పొందినన్ను అధోగతికిద్రోయించుకాలము వచ్చుచున్నది రైతు.

ఓటువిలువ తెలుసుకోరన్నా ఒకపూటతిండికే
ఓటుయిచ్చుట సిగ్గుచేటన్నా :
ఓటుతోనే ముందుస్వేచ్ఛా కోటపట్టగ వలసియున్నది
స్వేచ్ఛకై నను నిదుర మేల్కొని నాటస్వార్థము పౌరుషముతో రైతు.

ముందునాటికి దాపవలెనన్నా ! అభ్యర్థులెవరో
ముందుగా యోచించి చెప్పన్నా !
ముందునాటికి జారియోగ్యుల క్రిందజేసియు పరులకొసగిన
అందుకలిగెడి చెరుపుకై మనమెందరము కుందుదము
గావున రైతు.

ముందుకాలము రైతుదేనన్నా : నిదురించకను నీ
వందుపాల్గొన సిద్ధపడుమన్నా :
ముందుకాలములోన నీవానందపడగల రేఖలున్నవి
కందువదెతెలి తెల్లవారక ముందుస్థానము నాక్రమింపను రైతు.

పాలనము నీ చేతిలోదన్నా నీ వెన్నుకొన్న
ప్రతినిధియె పెత్తనదారన్నా !
పాలనంబునకెపడుయోగ్యుడో ప్రథమమునయోచింపకుండిన
పాలనముచెడి పోగ యిప్పటి పాలనమె మేలంద్రు
గావున. రైతు

కులముతో మనకేమి జోలన్నా : కష్టించిదున్నే
కులము ఒక్కటె తెలుసుకోరన్నా !
కులము కక్షల బెట్టిమనలోపలను భేదము రగులజేసి
బలము సంపాదింపనెంచెడి తులువతనము వీడిమన రైతు.

(1933 [illegible]

## విజయగానము

రైతు కార్మిక రాజ్యస్థాపన
చేయగావలె లెండు లెండో.
తెలుగుయోధుల విజయధ్వంబా
తెలుగువీధుల మారుమ్రోగెను
తెలుగుకీర్తి వెలుంగుదిక్కుల
తేజరిల్లెను సూర్యుపగిదిని, రైతు॥
తాటిఎత్తున పొంగవచ్చెటి
రైతుకార్మిక వాహినిలో
ధననిరంకుశ బలములన్నియు
పగిలికొట్టుక పోవగానే. రైతు॥
వీరభారత ~~[illegible]~~ [illegible]
వీరజవ్వాని అండనుండగ
రైతుభారత ~~[illegible]~~ [illegible]
[illegible]కరంగా [illegible]డుసిల్వగ. రైతు॥
వృద్ధినాయక దీవనలతో
యువకులెల్లరు ముందునడవగ
దేశభక్తియువక యోధులు
సంగతంబున ముందునిల్వగ. రైతు॥
ఆరరాని అగ్నిజ్వాలలు
అణగరాని విజయఘోషలు
రైతుకార్మిక రాజ్యస్థాపన
జేసిభాసిల నంతదాకా. రైతు॥

—శెట్టిపల్లి
(1937)

## ధర్మవీరుడు

దేశమంతయు నెపుడు కర్షకా!
నిన్నెనమ్ముకొని యున్నది కర్షకా!
ధర్మవీరుడ వీవు కర్షకా!
మనకు ధర్మంబె ధనమోయి కర్షకా!
ఉత్సాహమే లేక కర్షకా!
ప్రజలు శవమట్లు పడియుండ్రు కర్షకా!
ధైర్యంబు దాల్చుమో కర్షకా!
రోజులీలాగె యుండునా కర్షకా!
లేవోయి, లేవోయి, కర్షకా!
లేచి నీశక్తి గన్పరచుమా కర్షకా!

—గణపతి
(1938)

# కర్షకా

నీవు హలమునుబట్టి
నేల దున్నకపోతే
రాజాధి రాజులకు
రాలదొకగింజైనా
నిలువ నీడున్నదే?
లేవోయి కర్షకా!
రావోయికర్షకా
రణరంగమునదుముక.

పండినా పంటంత
శిస్తుకొరకమ్మేసి
పంటఖర్చుల రుణము
రక్తమును పిండంగ.
ఘనదరిద్రముతోడ
కడుపగిలి పోతుండ ని. రా.

కత్తులూ బాణాలు
ఫిరంగి తోటాలు
లేవు లేవో యంటూ
జాలి పడబోకోయి
నీ హలము కొడవలియె
నిజమైన బాణాలు
నిన్ను మార్క్సువార్కు, ని. రా.

అఖిలభారత రైతు
~~కాంగ్రెసే~~ యుంతగా
తమదౌష్ట్యముల కొరకు
నేటి పిరల్లాంటి
సంఘాలు నెలకొల్పి
నిజమైన సంఘాలు
నీరసం కానరింప
కమ్యూనిస్టు నాయకులు
కృషించుచున్నారు
మెలకువతో కనిపెట్టి
కొట్టకుంటే దెబ్బ ని. రా.

ఎన్నోమారులు నిన్ను
మోసాలు చేసారు
భేదాలు పెంచారు
నీ పెంపు గూల్చంగ
అట్టి వారలకిపు. నీ... పోతే // రావోయి
~~కొట్టకుంటే దెబ్బ~~

ధీరతతో - వీరతతో
బాలకేసరిలాగా
శత్రువులపై దుముక
రావోయి కర్షకా
రణరంగమున దుముక ని. రా.
(1939)

# యువకుల దండయాత్ర

వెలిగించండీ జ్ఞానజ్యోతిని
ఉడికుడికొచ్చే వేడిరక్తముతో
ఆకలిమంటల వేడిపొంగుతో
యువకుల్లారా! రండీ ముందుకు.

కర్షక కార్మిక సౌఖ్యంకోసం
రైతు సంఘములు కార్మిక సమితులు
స్థాపించండీ యువజన సమితులు
యువకుల్లారా! రండీ ముందుకు

బూజుపట్టిన పాతచెరలను
ముసరి నిరాశల మూలుగులన్నీ
శరవేగంతో తెంచుకు రండీ
యువకుల్లారా! రండీ ముందుకు.

జాతిశౌర్యమె తాండవింపగా
జాతి తేజమె దిక్కుల బారగ
స్వేచ్ఛాహోమపు సమిధలుగండీ
యువకుల్లారా! రండీ ముందుకు. (౧౯౩౮)

# ధనికుడా!

ఉ॥ తొల్లిటినుండి సల్పితివి దుండగకృత్యములెన్నొ? నేటితో
చెల్లెను; నీ ధనాఢ్యతకు జేటుదినంబులు దాపురించె; నీ
యుల్లము చిక్కబట్టుకొను మోరి! కృషీవలు లింతకాలమున్
చెల్లెనొ చెల్లకో తమకుచేసిన ద్రోహముపై చినారిలన్

ఉ॥ తాతలపేరు గొప్పలను, తండ్రుల వైభవసంపదాదులన్
చేతమునందు లంచుక విశేషదురాగ్రహవృత్తి బూనినన్

తాతలనాటి రీతి మదితల్లడమందగ కంపమొందుచున్
భీతిలువారు లేరు; మరివేగమె తీరును నీ ధనాంధతన్

క॥ సమతా, స్వతంత్రతాస
త్యములే పూర్ణస్వరాజ్య హర్మ్యంబునకున్
క్రమమైన పునాదులు సూ
శ్రమజీవులకందె స్వర్గసౌఖ్యము కలుగున్ (1937)

# దేవుడెక్కడ

మండువేసంగిలో
మిట్టమధ్యాహ్నాన
ఎండనిప్పులు గ్రక్క
వేడిగాడ్పులువీవ
వాడిన ముఖాలతో
శుష్క దేహాలతో
మురికెబట్టలుగట్టి
తట్టనెత్తినబెట్టి
కూలినాలి చేసే
కూలిజనులింక
కాలువలుగట్టినా
చెమట వరదలవంక
చూచితే చాలురా!
గుండె నీర్కారురా!

దేవాలయంబులో
నిర్జీవప్రతిమలో
లేడురా! దేవుండు
లేడురా! ! లేడురా? ! !
మడిగట్టినానని
ముక్కుగట్టిగమూసి
చేసే జపాలలో
లేడురా! లేడురా!!
చెమట కాలువగట్టి
కాయకష్టముచేయు
శ్రమజీవులమధ్య
కాన్పించు కనువిచ్చి
చూడరా! చూడరా!!

—శ్రీనివాస చక్రవర్తి బి.ఎ.
(1943)

## నాగలి

నాగలి నీకిదే జోహారు
నా భాగ్యదేవతా జోహారు నా॥
సిరిలో బుట్టింది సీతా మహాసాధ్వి
నాగేటి చాలులో నా భాగ్యమున్నది నా॥
ఏటికేడాది మాబోటివారికి నీవు
పొట్టనిండా తిండి పెట్టి పోషించాలి నా॥
లక్షలు గడించినా లాభమేలేదు నీ
కొనమీద బ్రతకాలి కోటానుకోటి నా॥
రాజ్యాలు గెలిచినా రాదు నోటికి మెతుకు
నినుగెల్చిననాడె సకలలోకము గెల్చు నా॥

—(శ్రీ) టి. రామస్వామి
(1945)

నీకు స్వాగతమన్న రైతన్నా!
నీకు మంగళమోయి రైతన్నా!
నీ క్షేమమే రాజ్యక్షేమంబు రైతన్నా!
నీ చాకిరే క్షామధ్వంసమ్ము రైతన్నా!
వడగొట్టు చలిగాలి కోర్చికానీయుంటావు
తలబగులు యెండలో తడబాటుబడబోవు.
నిలచి వర్షములోన రైతన్నా!
నీ పొలము చూతువో రైతన్నా! నీ॥
సకల జీవులనెల్ల సాకేటిరాజువు.
సకల బాధలనెల్ల సవరించునేతవు.
నీకన్న మొనగాండ్లు రైతన్నా!
భూమిలో లేరోయి రైతన్నా! నీ॥

1946—కవిచంద్రులు కోటసోదరకవులు

# "మహిళా కాంగ్రెసు"

స్త్రీలకాంగ్రెసు లేవవచ్చెనమ్మా
మనభావి భారత నారిలోకము మేలుకొను నమ్మా
స్త్రీలకాంగ్రెసు పూనికలో మన భాగ్యములను కొలుపకుండిన
దారితెలియక దేశమునకే దూరులై పొయ్యెదరు గావున స్త్రీ॥

దేశమునకై తేరిచూడమ్మా మనదాస్య
శృంఖల భేదమునకై పాటుబడుమమ్మా
దేశమంటే తెలియకనె యీనీచజీవన పథమెబట్టిన
దాస్యమున నారీమతల్లులు నాశమైపోయెదరు గావున స్త్రీ॥

స్త్రీలుకూడ మానవులె అమ్మా విజ్ఞానమందున
ఓలలాడిన స్త్రీలుగలరమ్మా
స్త్రీలుకూడ మానవులెయని పాలకులు దిగ్భ్రమను బొందగ
ఏలియున్నది విజయలక్ష్మి వీరజహ్వారు సోదరీమణీ స్త్రీ॥

మాతృదేశపు తలపునిలుపమ్మా మనజన్మ భూమికి
సాటివచ్చు చోటెలేదమ్మా
మాతృదేశపు దాస్యబంధము మంటలో గలపాలిరమ్మని
దేశమందలి యువతులకు సందేశమును వినిపింపుమమ్మా స్త్రీ॥

కదురు కవ్వము వదలబోకమ్మా
ప్రాపంచ ప్రజలకు కడుపు తిండికి జీవగఱ్ఱలవి
కదురుతో సామ్రాజ్యశక్తిని కాలరాసెను గాంధిదేవుడు
ఎదురులేదీ విశ్వమున మనకదురుకని కాంతలకుతెలియ స్త్రీ॥

— మిక్కిలినేని భగవంతరావు

# శిల్పి

నీ కళాకిరణాలు నిఖిల దిక్కులందున
నిండించరా శిల్పి పంచుత్తవి భాగ్యాలు!
సమగమైకము పీఠా
భారతావ్యదయమ్ము గావించరా!!

గర్షకుడు నీవును కలిపి చేతులరెండు
మనదేశ గాస్యమ్ము మంటలో గలసంగ
వీరులై పూనరండిరా!
మీతల్లి వీరమాతనుకొండిరా!!

ఏనాడు మనవృత్తు లీగిపోయెనో నాడె
భారతీయులపెంపు బాటపట్టిందిరా!
శిల్పిపీఠము నెక్కరా!
తిరిగి ఆశ్రీవిందు నర్తించురా!!

—కొంపూరు వీరరాఘవాచార్యులు.

సీ. ప్రాన్సిలక్ష్మిబాయి సమరశయ్యను వ్రాలె
భారత స్వాంతంత్ర్య భక్తి కతన
కమలనెహ్రూ విదేశమున ప్రాణాలు బాసె
భారత స్వాతంత్ర్య భక్తి కతన
మాత కస్తూరిబా మరణించె జైలులో
భారత స్వాతంత్ర్య భక్తి కతన
అన్నపూర్ణాదేవి అసువులు కోల్పోయె
భారత స్వాతంత్ర్య భక్తి కతన

వెలది కమలా సరోజిని విజయలక్ష్మి
భారతీదేవి మొదలుగా ప్రమదలంత
యిళ్లు వాకిళ్లువిడిరాత్రిళ్లు పగలు
తిరుగుచున్నారు నీబిడ్డ లరుగొ అరుగొ
భరతమాతరొ చింతిల్లవలదు తల్లి.

—వేజండ్ల

## రైతుపుత్రా మేలుకొనవయ్యా

ముందునాసిను నీ వెరుంగమయా జగమంతనీపై
గ్రిందుకొని యాధారపడినదయా!
అందముగ నీచేతియన్నము పొంది మహదానందమొందుచు
మందపై జీవంబులల్లవె వందిగణమటునిను స్తుతించెడు. రైతు॥

హలముబూన్చిన సృష్టియోనుకనా! కళ్లమున ధాన్యపు
ఫలముసూర్చిన స్థితి కలుంగుగదా!
మెలకువతో నీబలము చూపక, తెలియజాలరు
కలియుప్రతుయి కుమువనిలువను, కూర్కు-పెట్టను రైతు
బిడ్డడె రక్షకుండని రైతు॥

రిత్త మాటల ప్రొద్దుపుచ్చకుమా! పనిభారము ని
తలయెత్తు భయమును లెక్క-చేయకుమా!
శక్తితో నొకమారు నీస్థితి చిత్తమున ధ్యానంబు
చేయ మహత్తరంబగు కార్య
జాలము మెత్తనికము పట్టునప్పుడె రైతు॥

[illegible] (1936)

## రైతు రక్షణ

దినమెల్ల కష్టించి పనిచేసి పడసిన
కడుపునిండని పట్టె గంజితోడ
వెలుగుగాలియుజొర వీలులేనంతటి
యిరుకుగల్గిన చీకటిండ్లతోడ
మాసిపేలికలయి మడికేవపుట్టించు
మొలకుచాలనిగుడ్డ ముక్కతోడ
మడ్డియొడళ్లతో మడతలై వెన్నంటు
కడుపులతో గుంట కళ్ళతోడ
అనుభవింపరాని యవమానములతోడ
చావుబ్రతుకుగాని జీవనంబు
గడుపుచున్నవారు కటకటా ! పాటక
ప్రజల నాదుకోరే ! భ్రాతలార !

మం. వెంకటశర్మ.

## ముందుగతి

ముందుగతి యోచింపవలెనన్నా - రైతులుము క[illegible]
లందరేకంబగుట మేలన్నా
ఎందరెందరో యేకమై ఫల - మొందిరాము సుఖించుచుండిరి
మందమతులముగాక వెంటనే— ముందు॥

పొలములనుగని మురియవలదన్నా - జనసంఖ్య హెచ్చిన
కొలదితిండికె - కాటకంబన్నా
నిలువబంజరు భూములడవులు - పొలములుగ మార్పించిపల్లెల
పొలములో పనిచేయుకూలికి - పూర్ణహక్కులతోడనీవలె ముం॥

(1946)

# మా దేశం

ఏ దేశము మీ దేశం
ఏ లోకములో మీదేశం
ఆదేశంబున మాదేశం
అమరలోకమున మాదేశం
మతములుండునా
మీదేశములో
మమతలుండునా
మీరాజ్యములో
మతములు మమతలు
మనుజులకొరకే
హితమని నమ్మే మాదేశం
వితరణ గలదీ మారాజ్యం
జాతులుండునా మీదేశములో
జగములుండునా
మీరాజ్యములో
జాతీయతలో జగముల నెరిగే
~~స్వతంత్రభావము మాదేశం~~
స్వరాజ్యధామం మా రాజ్యం
ఆశలుండునా మీదేశములో
అర్థముండునా మీరాజ్యములో

ఆశలుండునూ అర్థముండునూ
ఆశార్థంబుల మాదేశం
అందరికొరకే మాదేశం
ప్రభువులుండురా మీదేశములో
బానిసలుండురా మీరాజ్యములో
ప్రభువులేనీ బానిసలేనీ
ప్రజారాజ్యమే మాదేశం
శ్రమజీవులకే మారాజ్యం
~~వర్గాలుండునె మీదేశములో~~
~~మార్గాలెందున మీరాజ్యములో~~
రైతులు కూలీ ప్రజావర్గముల
రాశ్రితయమున మాదేశం
రాసులయేకమె ఆదేశం
మలమలమాడే
మనుజులుండురా
వలవలయేడ్చే వారలుండురా
మలమలమాడే వలవలయేడ్చే
మనుజులులేనిది మాదేశం
కిలకిలనవ్వులు గలదేశం
కళకళలాడును మాదేశం

— వేజెండ్ల
194( )

జపతపంబులు గానముల్ చాలుచాలు
అన్నితలుపులుమూసి యీ దేవాలయమున
జిమ్మజీకటిగొందులో జేరి యిట్టు
లొంటి నెవ్వని పూజించుచుంటివిచట

తెరచి కన్నులఁజూడుము దేవుడెదుట
గానవచ్చునొ లేదో నీ కన్నులకును
గట్టియా భూమిదున్నెడు కాపులరుగొ
కష్టపడుచోట నాతడు గలడుచూడు.

రవీంద్రుని
(భక్తిప్రబోధమునుండి)

రాట్నలక్ష్మికి మంగళం మారాజ్యలక్ష్మికి మంగళం
పాలుబోలిన నూలు నొసగే భాగ్యలక్ష్మికి మంగళం
మాభాగ్యలక్ష్మికి మంగళం

సిరులు తొలకెడు దివ్యవేళల కరవు లురిమెడి కటికివేళల
కన్నబిడ్డల కాచిప్రోచిన కదురు తల్లికి మంగళం రా॥

భిన్నమతముల భిన్నకులముల భిన్నభాషాభేదములనూ
భిన్నమయ్యెడు చిన్నబిడ్డల చేర్చు జననికి మంగళం రా॥

ప్రతీచ్య దేశప్రజలు వారలు పాటుపాటులు గట్టునాటికె
మొవిలువలు చెలువు జూపిన నూలు తల్లికి మంగళం రా॥

జారిపోయిన దేశగరిమను మీరిపోయిన దేశ సంపద
తిరిగి చేర్చగ తరలివచ్చిన వర ప్రదాయకి మంగళం రా॥

—శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మ
పాడి పంటలనుండి

ii

# రైతుబాబు

రైతుబాబును మీరుచూడండీ! చేతనైనా సేవచేయండీ!
ప్రొద్దుప్రొద్దునలేచి చద్దిదిని పొలములో
ఎద్దులతో ఎండలో ప్రొద్దల్ల దున్నేటి    రైతు॥

కాడిమూపునబెట్టి కష్టించువాడండి
కఱవులను దీర్చేటి కర్మవీరుండండి    రైతు॥

దేశదారిద్ర్యంబు నాశమవ్వాలంటె
రైతులకు సహాయమౌతువుండాలండి    రైతు॥

పనిముట్లు కొనుటకు బ్లాక్ మార్కెట్టండి
ధాన్యంపు బస్తాకు ధరసైతె లేదండి    రైతు॥

స్వల్పవడ్డీలతో ఋణములివ్వాలండి
చెమటోడ్చురైతుకూ చేయూతనివ్వండి    రైతు॥

భూమిబండినచోట లేమియే లేదండి
భూమాత గోమాత పూజ్యదేవతలండి    రైతు॥

దున్నవలె గూర్చున్న అన్నమేలేదండి
దున్నుకొనువారికే భూమున్నదండీ    రైతు॥

రైతులే రాజులై రాజ్యమేలాలండి
రామరాజ్యము మనకు రావాలెనండీ    రైతు॥

డా॥ రెంటాల గోపాలకృష్ణమూర్తి

# సేద్యగాడు

శా॥ ఎన్నోమాసములెండనీడనకఁ గష్టించి మృష్టాన్నవృత్తమే
యన్నంబంచును నమ్మి, పంటలను బూయంజేసి, మర్త్యాళికిన్
వన్నంబుంగురిపించు దాతవగు రైతన్నా! భవత్సేవయే
చెన్నారంగఁ, భారతావనియు శ్రీలొంద, జీవింపఁగన్.

ఆ వె అఖిలలోకములకు నన్నదాతవు నీవ
వంచు నిన్ను దాపురించె గోవు
దాపురించి సర్వదా నీకు మేల్సేయు
పూత చరిత గోవుమాతగదర.

2) క. గోమాతను భూమాతను నీమంబుగ నమ్మి సేననెలపెడి నీకున్
సేమంబుఁ గూర్చుకున్నఁ బ్రజామంత్రులపదవులేల? శాసనమేలా?

3) ఆ.వె. నీ పొలానహలము నిముసమాడకయున్న రుద్రభూమికాదె లోకమెల్ల
నీమహత్వశక్తినెఱిఁగి సృష్టికి జీవగఱ్ఱవంచు నిన్నుఁ గనరె ప్రభులు

1) ఆ.వె. కల్ల బొల్లి మాటలుల్లమందునలేవు
సాధుమతివి దుఃఖసాగరమున
నీదుచుందుకాని, వేదనఁ బడవయో!
ఐడుగు సేద్యగాడ వందనములు

(1947)

—చెరుకుమల్లి వెంకటయ్య ~~చౌదరి~~

అందని దివ్యభూముల కహర్నిశ మిట్లెగఁబ్రాఁకుచుంటి
వెందులకోయి? నందనములేల యసంగత దేవతాప్సరో
బృందములేల? చందనములేల? సుగంధములేల? జీవికా
నందమొనర్చు రైతుభజనమ్మున నీకృతి నింపఁగూడదా?

—కవిబ్రహ్మ
(క్షేత్రలక్ష్మి)

# ఓ కష్టజీవుడా!

కార్మిక సోదరా
ఓ కష్ట జీవుడా!
లేవరా! లేవరా!
ముందుముందుకె నడువరా!
ఎంత కష్టించినా
కడుపునిండా లేదు
ఎంత శ్రమించినా
వంటినిండా లేదు కా॥

స్వతంత్ర కుసుమమునీది
స్వారాజ్యసుఖమునీది
ధనిక వర్గమునీవు
హొట్టకొడుతున్నాది కా॥
భారతావని నీది
భావిపాలకుడవీవు
వేగముందంజవేయరా
కర్తవ్యమును పాలింపరా కా॥
నీదుబాధ్యత నెరిగి
మహానగారా ప్రోగించి
అజేయశంఖం పూరించి
ముందు ముందడుగిడుమురా కా॥

—వాడ్రేవు శ్రీజోగిపంతులు

మినుపట్టి నలుదెసల్ మెరిసిపోయినఁగాని
కనుఱెప్పఁ గొట్టఁడా కర్మయోగి
మండువేసవి నిప్పుచెండుచుండినఁగాని
కాయమ్ముగాపఁగా కష్టజీవి
ఆరుగాలములేమిఁడై కృశించినఁ గాని
పడిపంచఁ ద్రొక్కఁడా భాగ్యశాలి
చుట్టపక్కాలిల్లు చూఱకొన్నంగాని
తన్నుఁ దా నెఱుఁగఁడా ధర్మరాజు

విశ్వమోదమఱచి విషమిచ్చుచున్నను.
దోసిలొగ్గి కనుఱు మూసినాఁడు
వెనుకముందులేని మనవంటివారల
నెంతమంది నుద్ధరింపఁగలఁడో!

సేద్యమొరులపాలు జీవమ్ము మలపాలు
స్వాస్థ్యమంతొ యింతొ చదువుపాలు
కష్ట మోట్లపాలు కల్మిడంబముపాలు.
మా చరిత్ర తుదకు మచ్చపాలు

నీటితీరువక్రింప నిలుపుదోఁపిడిచేయు
ఉద్యోగి మాతాట లొలుచువాఁడె
తనకు బాఱుచాల దని యల్లుకట్టించు
సంచులు దొలఁగఁద్రోయుచువాఁడె
చదువుసంధ్యల పేరఁ జెదపుర్వువలెఁజేరి
కొసుకమాంతము గుండెఁ గొలుకువాఁడె
నవ్యసభ్యతకుఁ జెంతంజేరి భూషించు
పక్షింభరులు బలిఁగోరువారె
పట్టణాభ్యాసములు తలపడెడులోన
సన్న్యసన్యాస మిప్పించి సాగనంపు
దూరపుంగొండ నునుపుగాఁ దోఁచుఁగాని
సభ్యజనులెంతమాత్ర మాశ్చర్యపడరు

ఇంతకు నా పరాత్పరునకే దయగల్గిన రైతురాజ్య మ
త్యంత విభూతిఁ బెంపెసఁగఁగా మన కర్షక సార్వభౌముఁడే
అంతములేని యీభువనమంతకు శాసనకర్తయై నిర
వ్యంతర పాలనం బొనరుపంగల భాగ్యము గల్గుచెన్నఁడో!

ఆకనుపట్టు క్షేత్రమున కాపలిగట్టిన పంటచేను నా
జూకుగ గాలిపోఁకి మనచూపులకుం బ్రణమిల్లినంతనే
రేకుల కప్పులోఁ బొటమరించిన పెన్నుపసందు చూడరా?
నీకవితామృతంబునకు నిగ్గట గోచరమౌను పుణ్యుఁడా!

ఈ రసశష్మ్య కావ్యమను మేదిని మెత్తఁగదున్ని పచ్చిశృం
గార రసమ్మునింపి కనకమ్మొలికించినమాత్రఁ దీఱునే
భారతకష్టగాథ తమిపట్టక వ్రాసిన మీ కవిత్వపుం
గారడిగాక మా కడుపుఁ గక్కుఱితిం దొలఁగింపనేర్చునే!

కన్నతల్లియె తగుపుణ్యగర్భగాదొ?
కాలుపెట్టిన భువి రత్నగర్భగాదొ?
పడసినట్టివరంబె దౌర్భాగ్యవరమొ?
కర్షకునకెప్పుడే దినగండమేల

గాలికిఁదూఁగియాడు మొలకల్దలలూఁచుచు పైరుపాళ్ళపై
వ్రాలిన వాత్మబాధ దెలుపం గమకించెనొ; గాయపడ్డ మా
హాలికసార్వభౌమ కుశలాతిశయంబడుగం దలంచెనో?
జాలిచరిత్రకుం గరఁగఁ జాలని మానవజన్మ గాల్పనా?

ఓ, పంత పొలిద్దు నిర్వారు
హూరాకై పాటుపడినఁ గూడంబెద్దే
నేరము పోయికడకని స
ట్టూమునాచున్నాఁము కిల్లకో త్రమ్ముఁ చపటస్

కవిబ్రహ్మ
ఏటుకూరి వెంకట నరసయ్య
(క్షేత్రలక్ష్మి)

# ఏటికీ నిరుమాంద్యము!

ఏటికీ యీ నిరుమాంద్యము! ఓ రైతుబిడ్డా! లేచిరమ్మా ఏటికీ॥

జీవకోటులాకలనెల్ల - జీవగర్రవై తినిపింపను
భావిభాగ్య ప్రదుడవురమ్మా ఓ రైతుబిడ్డా ఏటికీ॥

డొక్కనిండా కూడులేని - బక్క ప్రేగులతో నీవు
దుక్కియెట్లు దున్నగలవోన్నా ఓ రైతుబిడ్డా ఏటికీ॥

మొలకు జానెడుగుడ్డలేకా - చలికి వానకు యెండకోర్చిన
నిలువ నీడయు నీకులేదికనూ ఓ రైతుబిడ్డా ఏటికీ॥

చెట్టుపుట్టాగొట్టియెంతో - నట్టుగడ్డా పగలదున్నిన
పట్టెడన్నము నీకులేదికనూ ఓ రైతుబిడ్డా ఏటికీ॥

కోడిగూయకానెముందే - కాడిమూతువు జాగులేకను
బీడువారిన పొలముదున్నాగా ఓ రైతుబిడ్డా ఏటికీ॥

మంచెయేగద పసిడిగద్దియ - కంచెయేగదకంచుకోట
పంచటరుగే రచ్చబండాయే ఓ రైతుబిడ్డా ఏటికీ॥

వల్లగాదని మేడివీడిన యెల్లలోకము తల్లడిలుచు
పిల్లిలేవదు ప్రొయ్యిరాజదుగా ఓ రైతుబిడ్డా ఏటికీ॥

కష్టపడుమానీదువంతా - తుష్టినొందుట పరులవంతా
నీకష్టమూ యేయేటగలసెనాగా ఓ రైతుబిడ్డా ఏటికీ॥

పొలపదాలను పాడుకొంటూ - పొలమునే కచేరిజేతువు
ప్రొలుమాలక పనులుజేయగనూ ఓ రైతుబిడ్డా ఏటికీ॥

1949

సీ. ఆడుగఱ్ఱలునొక్క మేడెపుష్టేగాని
ఆపూటగంజికి ఆటిరాదు
దోషబారిముజొన్నగోసెఁడంబలిగాదు
రాగిపంటనగ శ్రీరామరక్ష
గాజుపురుగుబారినాజబోయెనుసజ్జ
కొఱ్ఱబిళ్ళకునై నలొట్టలిడియె
పరిగపంటసగసు సరిగేరుకొనలేదు
దారకానికి కొఱ్ఱదారిలేక.

గీ. ఆముదాలకుజంగపు ర్వ్యాక్రమించె
వాళయెత్తె నప్రత్తిక ద్దాపుళక్క
పాడిపంటలుయనుమాట బండిగల్లు
విస్తుకీలాగుచెల్లించు సేద్యగాడు॥

సీ. పగలుజాతిరితీరుబడిలేనిసంసారి
కాయంబుఁడాపనికష్టజీవి
నడలేకపడిదున్ను బడుగుటెద్దులజోడు
మేలిగుణాలకద్దాలమేడ
నడమంత్రపుసిరిమిడిసివచ్చినగాని
నిక్కులాటలు లేనీయుక్కుతునక
నిదురమంచములేచినది మొదల్ పొదుగించి
గుమ్మముల్ ద్రొక్కనిగుప్తధనుడు

గీ. నిరతమునునెత్తుటేరుల నిండమునిగి
తేలియాడుచునున్నట్టి, ధీరచర్యుఁ
బండినసరాలపాఁడియు ద్దండపిడుగు
తనమెవర్ణింపరైతుసో దరదలంప॥

సీ. పిట్టలగమితోడ పేరెమువాఱగ
చెఱుఖెమ్మటలు చేనఁజిందులాడ
పంటమిర్పులపీచఁబడి చాలుపరికెల
చిరిపిచేష్టలకు గుంటిళ్లదీయు
జపలేనకాళ్ల సత్తువగుంజిలాగిన
పారాడుపైడుగాపాడగాను
పోతుటీఁగనునైన పొలివోకఁగాపాడి
భూతకోటులకును మేతవేయు

గీ. పడితరమ్మనకును లోటు పాటుమైన
యొరులనాసించఁబోఁడయి ప్వరసునైన
యాలమందలతోడన యాటలాడు
సైతికాదర్శప్రాయుఁడీ రైతుబాబు.

సీ. వడగాడ్పుసుడిగాలిసుడిసినిప్పులుఁగ్రక్క
చేటలతోడను చెఱగుచున్న
కడుపృగుంటలచిచ్చుగదసిముట్టించిన
కరణిఁబ్రహ్మాండంబుఁగాల్చుచున్న
కన్నుబొడచుకున్న గనరానికటికిచీ
కఁటిబ్రహ్మారాక్షసికొఁగలించ
కడకప్పకొకగంటుబడకుండనిండుగా
క్లనుకోపుబెట్టుచూనిమేపు

గీ. కాఁడుఁగాచినయట్లుస్వ గాలసమితి
వసలిపేలబడ్గన్నుమూఁతఁబడకుండ
కొఱనిదయ్యాలతోడనూ కొట్టుకొనుచు
పైదునాపాడుచుండునా సైరికుండు॥

— దామచర్ల వీరరాఘవయ్య

# ఏమున్నది గర్వకారణం

ఏ దేశచరిత్ర చూచినా
ఏమున్నదిగర్వకారణం
నరజాతిచరిత్రసమస్తం
పరపీడన పరాయణత్వం
~~నరజాతిచరిత్రసమస్తం~~
పరస్పరాహరణోద్యోగం
~~నరజాతిచరిత్రసమస్తం~~
దరిద్రులను కాల్చుకతినగం ఏ॥
బలవంతులు దుర్బలజాతిని
బానిసలనుకావించారు
నరహంతలు ధరాధిపతులై
చరిత్రమున ప్రసిద్ధికెక్కారి
రణరంగముకానిచోటు
భూస్థలమంతా వెతకినదొరకదు
గతమంతాతడిసెరక్తమున్
కాకుంటె కన్నీళులతో
చల్లారిన సంసారాలు
మరణించిన జనసందోహం
అసహాయుల హాహాకారాల్
చరిత్రలో మూలుగుచున్నవి
వైషమ్యము స్వార్థపరత్వం
కౌటిల్యము ఈర్ష్యలుస్పర్ధలు
మాయలతోమారు పేళ్లతో
చరిత్రగతినిరూపించినవి ఏ॥
చెంగిస్‌ఖాన్, తామర్లేను
నాదర్షా గజనీ, ఘోరీ
సికిందరోఎవరైతేనేం
ఒక్కొక్కగుమహాహంతకుడు
వైకింగులు శ్వేతహూణులు
సిధియన్లు, పారశీకులు
పిండారులు ధగ్గులుకట్టిరి
కాలానికికత్తులువంతెన ఏ॥
అజ్ఞానపుటంధయుగములో
ఆకలిలో ఆవేశములో
తెలియని యేతీవ్రశక్తులో
నడిపిస్తే నడిచిరి మనుషులు
అంతా తమ ప్రయోజకత్వము
తామే భూపకధినాధులమని
స్థాపించిన సామ్రాజ్యాలు
నిర్మించిన కృత్రిమ చట్టాల్
ఇతరేతర శక్తులలేస్తే
పడిపోయెను పేకమేడలై
పరస్పరము సంఘర్షించిన
శక్తులలో చరిత్రపుట్టెను ఏ॥
చిరకాలము జరిగిన మోసము
బలవంతుల దౌష్ట్యాలు

ధనవంతుల పన్నాగాలు
ఇంకానా ఇకపైసాగవు
ఒకవ్యక్తిని మరొకవ్యక్తి
ఒకజాతిని వేరొకజాతి
పీడించే సాంఘికధర్మం
ఇంకానా యికపై చెల్లదు
చీనాలో రిక్షావాలా
చెక్ దేశపు గనిపనిమనిషి
ఐర్లాండులో ఓడకళాసి
అణగారిన అర్తులందరు
హాటెంటాట్ జూలూనీగ్రో
ఖండాంతర నానాజాతులు
చారిత్రక యధార్థతత్వం
చాటిస్తారొక గొంతుకతో ఏ॥
నైలునదీ నాగరకతలో
సామాన్యుని జీవితమెట్టిది
తాజమహల్ నిర్మాణానికి
రాళ్లెత్తిన కూలీలెవ్వరు
సామ్రాజ్యపు దండయాత్రలో
సామాన్యుల సాహసమెట్టిది
ప్రభువెక్కిన పల్లకికాదోయ్
అది మోసిన బోయీలెవ్వరు ఏ॥

—శ్రీ శ్రీ

## కమ్యూనిస్టు దళాలయొక్క గుట్టు బట్టబయలు

దళాలయ్యదళాలు- మాయదారి దళాలు
మయిమాయదారి దళాలూ- మాయాదళాలు ద॥

సేవసేవ యంటారు- ప్రజాసేవ యంటారు
కూలిసేవ యంటారు- కూడదీసుకుంటారు ద॥

ఐక్యతైక్యతంటారు - ఆదరిస్తమంటారు
అందరొకటి యంటారు- అదోఇదో చెప్తారు ద॥

మీదుకోసమంటారు- మాదుకష్టమంటారు
మాయలెన్నొ చెప్తారు- ప్రజల మోసగిస్తారు ద॥

అన్నమన్నమంటారు- గట్లల్లోకంటారు
తీసుకరమ్మంటారు- తిప్పలెన్నో పెడ్తారు ద॥

గ్రామాల్లోకొస్తారు- అన్నంపెట్టమంటారు
పెట్టకుంటె ప్రజలను- పెక్కుబాధల్ పెడ్తారు ద॥

దెబ్బలెన్నొకొడ్తారు- తిట్లెన్నొతిడ్తారు
బాధలెన్నొ పెడ్తారు- చందాలివ్వమంటారు ద॥

యివ్వకుంటె ప్రజలను- ఆస్తిదోపిడంటారు
గొడ్లతోలుకెళ్తారు- ఖూనీలు చేస్తారు ద॥

చంపగామిగిలినోర్ని- చందాలివ్వమంటారు
ఇవ్వకుంటెమిమ్ములను- అదేచేస్తమంటారు ద॥

ఇల్లులొంగకుంటేను- ఇండ్లుకూలదోస్తారు
పెళ్ళమనిపిస్తారు- అడవిపాలౌతారు ద॥

ప్రజాసేవఅన్నోరు- ప్రజలుకష్టపడుతుంటె
దెబ్బలెన్నొతింటుంటె- పారిపోతుయుంటారు ద॥

వారిరక్షణాకువారు- ప్రజలకేమోచెప్తారు
ప్రజలమోసగిస్తారు- రక్షణిస్తమంటారు ద॥

మోసగాండ్రనమ్మవద్దు- అశాంతిలేపవద్దు
శాంతినికాపాడవలయు- శత్రులదునుమాడవలయు ద॥

పట్టబంధి: చపలయు- అల్లరులనణచవలయు
హాయినిచేకూర్చవలయు- స్వతంత్రమనుభవించవలయు ద॥

కె. యల్. యస్. సింహ

(1941)

# కూలీల మొర

గుండెనీరయి పోవుచుండెను గదరా - ఓ కూలిసోదర
ఎండనిప్పులు గ్రక్కుచుండెను గదరా॥

కండలన్నీ చెదర రక్తము - బిందికాల్వలు భూమినిండిన
తిండిలేని తిప్పలాయెనుగదరా
ఓ కూలి సోదర - ఎండిపోయిన నరములాయెను గదరా గుండె॥

నాలిచ్చిన వారమనుచు - తూలనాడీ చీలదీసి
జాలిలేకను కూలద్రోతురుగదరా
ఓ కూలి సోదర - మేలమాడుచు పలుకరించరుగదరా గుండె॥

ఎత్తుమేడలలోనా - మెత్తనిపూ పాన్పులపైనా
మత్తుకాని పడియుందురుగదరా
ఓ కూలి సోదర - చిత్తశుద్ధిలేనివారలు గదరా గుండె॥

కటికే పస్తులతోడా - కటకటా బడుచుండినగానీ
కఠినహృదయుల మనసు కరంగదుగదరా
ఓ కూలి సోదర - కంటినీరు కడవలాయెను గదరా గుండె॥

గాలివెలుగు లేనిగుట్ట - చాలయిరుకు టిండ్లలోనా
గులకబాల పడకలయ్యెను గదరా
ఓ కూలి సోదర - కూలిరాయడు సోలనాయెనుగదరా గుండె॥

దిక్కు మ్రొక్కు లేనియట్టి - దీనులకెల్లను మన
ఆచార్య రంగా గలడుగదరా
ఓ కూలి సోదరా - మ్రొక్కి వేడుకొందము పదరా గుండె॥

—దామచెర్ల వీరరాఘవయ్య

# రైతుల అగచాట్లు

సీ॥ కటికి చీకటివేళ - కాలాహిహానుల
నడుమచేలకు నీళ్లు - నడుపుచుండు
తీవ్రంపు పడకల - తేళ్ళమూసలెడు నారు
మోపులు నెత్తిన - మోయుచుండు
మొనలు దీరినగొబ్బ - ముండ్లగుత్తులుగల
కరుకు గడ్డలమీగ - దిరుగుచుండు
తిండిజేరనిపూట - గుండెపీసొరదీర
బురదనీటినిత్రావి - పొరలుచుండు
గడ్డపలుగులతో కాళ్ళ - గలుపుచుండు.
చెలగు పారలతో వ్రేళ్ళు - జేర్చుచుండు
ఇన్ని కష్టంబులను భరి - యించుచుండి
రాల్చుకుండునె కన్నీరు - రైతుబిడ్డ॥

సీ॥ పిడుగుల జడివాన - కడవపోతగ గ్రుమ్మ
చున్నను నాగలి - దున్నుచుండు
ఇనుమును గరగించు - యెఱ్ఱెండలలోన
తిరుగాలాడుచు కల్పు - దీయుచుండు
పెళ్లుగాలిగాని - బిసరి వీచుచునుండ
కొడవలితో పైరు - గోయుచుండు
తల మంచుగడ్డమై - తబ్బిబ్బు లొనరింప
కప్పగింజలురాల - గొట్టుచుండు
కసరు దున్నలనదలించి - విసుగుచుండు
పొగరు బెద్దలగదలించి - పోరుచుండు
ఇన్నికష్టంబులను భరి - యించుచుండి
రాల్చుకుండునె కన్నీరు - రైతుబిడ్డ॥

సీ॥ బండ్లచక్రములకు - పట్టాలుదేలేక
పొలములలో పనుల్ - నిలుపుచుండు
పాటునకనువగు - పశువులగొనలేక
చేలదున్నకె సాగు - జేయుచుండు
సరియైన బలమిచ్చు - యెరువుపెట్టగలేక
కొంచెమె పంట బం - డించుచుండు
తరుగుపంటలకైన - ధరలుతిన్నగలేక
ఖర్చులకై భూమి - గట్టుచుండు

సుదతి మెడనున్న మంగళ - సూత్రమమ్మి
శిస్తులుజెల్లించి పస్తులు జేయుచుండు
ఇన్ని కష్టంబులను భరి - యించుచుంటె
రాల్చకుండునె కన్నీరు - రైతుబిడ్డ॥

సీ॥ ఏనాడు నీవు క - ష్టించి ధాన్యంబు జే
కూర్చవో ఆనాడె - క్రుంగుజగము
ఏనాడు నీగొర్రి - రాణించివిత్తనాల్
జల్లదో ఆనాడె - చెల్లుజగము
ఏనాడు నీదుక్కి - టెద్దుపొలముబోయి
దున్నదో ఆనాడె - సున్న జగము
ఏనాడు నీచిత్త - మిలను సేద్యముజేయ
బూనదో ఆనాడె - మునుగుజగము

రణముపొంచిన నీ క్షేమ - భయములేదు
రథగజంబులున్న - కనకంపు రాసులున్న
వస్తుచయమున్న చతురంగ - బలములున్న
నీవులేకున్న రాజ్యాలె - నిలువవన్న॥

సీ॥ నెలజీతములులేవు - అలవెన్సులునులేవు
కరువుబత్తెములేదు - బిగుదులేదు
ఇంక్రిమెంటులులేవు - ఇతరగ్రాంటులులేవు
మొలమి పెన్షనులేదు - సెలవులేదు
అంసెటిల్లులులేవు - బెంచిబల్లులేవు
ట్రావిలింగునులేదు - డ్రెస్సులేదు
డిన్నలులునులేవు సుస్నవలుసులేవు
కాల్యూటులేదు యే - వ్యాల్యూలేదు

రెక్కలను ముక్కలొనరించి - రేయిపవలు
పొలముబెకలించి చెమట చు - క్కలనురాల్చి
ఖర్చులకు పంటలనుగట్టి - కడుపునిండ
తిండిజాలక కృశియించు - చుండెరైతు॥

సీ॥ చోళ్ళు కొర్రలు సజ్జ - జొన్నలుగోదుమ
సెనగలు దనియాలు - మినుము పెసర
అలచందలులవలు - ఆవాలు మెంతులు
పసుపు చెరకును నువ్వు - గసగసాలు
కంగను చేమయు - కందులు వొరగలు
పెండలమును ప్రత్తి - వేరుసెనగ
అరుగలును వడ్లు - ఆముదమల్లంబు
ఉల్లియు చిరుగడ - ఉల్లగడ్డ

కష్టపడి పంటబండించి - ఖర్చులన్ని
లెక్కజూడగ నష్టంబు - చక్కవేసె
ఫలితమేమియులేదని - పరితపించు
రైతుకష్టాలు గమనించు - రసికుడేడి॥

సీ॥ అసలు శిస్తులుగాక - అభివృద్ధిశిస్తులు
పైపుశిస్తులు అదె - సంఘశిస్తు
సీటితీరువశిస్తు - యేటితీరుశిస్తు
రెట్టిమొదలి పద్ది - పల్లెశిస్తు
తరము భేదపుశిస్తు - తిరిగిలోకల్‌శిస్తు
వెంటవెంటనే సెటిల్ - మెంటుశిస్తు
గూడపాటుకుశిస్తు - గుంకరొడ్ల కుశిస్తు
రాత్రింబవలు సర్వ - రాళ్ళశిస్తు

ఇంక నెన్నియొశిస్తుల - నివ్వలేక
దండుగలక్రింద పంటలు - ధారబోసి
అన్నమనునది చాలక - అలమటించు
రైతులింకేమి సేద్యాలు - జేతురయ్య॥

సీ॥ పంకసన్నంబులు - కుంకుమపువ్వులు
గుండ్రసంబవ మొలల - కొలుకుసుమ
సన్నకొనామణి - చిన్నపిషాణీలు
పెద్దకాకిరెక్కలు - పిన్నకుసుమ
పాలాబ్రగడ్డలు - బంగారుతీగెలు
సన్నంపుముత్యాలు - జున్నుబాలు
వంకెలు పగడాలు - వరడిల్లిభోగాలు
రామసాగరములు - రాజనాలు

ముద్దులరంగ బంధించి - మూటగట్టి
దండుగలక్రింద సర్వంబు - ధారబోసి
పొట్టకన్నములేక వా - పోవుటాయె
రమ్మ లేలెమ్మ మేల్కొమ్మ - రైతుబిడ్డ॥

సీ॥ నదులలో నీరున్న - అదనులో కాలువల్
విడిపించకుండెడి - వింతయేమొ
కాలువలను నీర - మోలలాడుచునున్న
చిన్నతూములబెట్టు - చిత్రమేమొ
కంత దీయకముందె - కటికిగడ్డలచేలు
గండిలెక్కలు వ్రాయు - చుండుటేమొ
నీరారగట్టిన - పైరు పై ఖరిగాంచి
తిరిగి నీరివ్వక - త్రిప్పుటేమొ

తెలియగాబోవు నీవు నీ - పొలమువిడచి
మంచి యధికార్లువచ్చి నీ - మంచిచెడ్డ
లరసి సాయంబుజేయ సం - బరముజెంది
చేతులిడి మ్రొక్కుచుందువో - రైతుబిడ్డ॥

సీ॥ పైరున పదిపుట్లు - పసలతొమ్మిదిపుట్లు
యెనిమిదిపుట్లు - కుప్పెక్కిదిగగ
ఎడ్లబంతులు ద్రిప్ప - యేడుపుట్లన్నర
యెనుములు ద్రొక్కగ - యేడుపుట్లు
ప్రోగుజేయగ ఆరు - పుట్లపందుము తూరు
పారబోసిన వేళ - ఆరుపుట్లు
పురిగోతములకైదు - పుట్లపందుము సరి
యైన కొల్తలుగొల్వ - నైదుపుట్లు

మూలమేలేని యీఅంచ - నాలునమ్మి
అప్పుచప్పుల సేద్యంబు - గొప్పజేసి
శిస్తుఖర్చులు చండుగల్ - చెల్లుబడక
బ్రతుకుబెట్టని విలపించు - రైతుబిడ్డ॥

సీ॥ ఏ హే హో హోయని - యెడ్లబంతులు ద్రిప్ప
పొలిగాడునిలబడి - పొంచిచూచు
ఒలియ ఒలియోయని - ఒలి పాటపాడంగ
చేలకుపొలిగాడు - చేరుచుండు
పొం పొలోయనిపెద్ద - పొలికేకబెట్టంగ
కళ్ళంబునను పొలి - గాడుదూరు
పొలిపొలేబంగపాల - పొలిగల్గవలెనన్న
పొలిగాడురాశిపై - పొరలుచుండు

మంచి పొలిగల్గగా తన - మనసుబండి
ధాన్యమునుబట్టి పాతళ్ళ - దాచిపెట్టి
తగ్గుధరలకు చివరకు - ధారబోసి
బ్రతుకుబెట్లని విలపించు - రైతుబిడ్డ॥

సీ॥ చిన్నయెండలుగాయ - జిటకబారెడిచింత
పెద్దయెండలుగాయ - బెట్టచింత
వరదలు ప్రవహింప - మునిగిపోయెడిచింత
గాలివానకు వంకి - గాంబచింత
తిరుగాడ పురుగులు - తెల్లకంకులచింత
ఏమెరుంగని కుళ్ళు - నాపుచింత
సుడిగాలి వీచిన - సుడమతాంసుచింత
లేకున్నరాళ్ళ - లేనిచింత

ఇన్ని చింతలుగడచి నీ - అన్నమునకు
పండునో పండదోచేను - పాపమింక
శిస్తుఖర్చులు దండుగల్ - చెల్లబెట్లొ
రైతుసోదర నీదు సం - ప్రాప్తమౌర॥

సీ॥ గురకరోగముచేత - కోడెదూడలుజచ్చి
చలిదొమ్మచే యెడ్ల - జతలుజచ్చి
వాతరోగముచేత - పడ్డదూడలుజచ్చి
నెరకుచేగేదెలు - నీల్గిచచ్చి
పెద్దరోగముచేత - పెయ్యదూడలుజచ్చి
పులిమిడచే-ఆల - మందజచ్చి
తోకగురుజులచేత - దున్నకుర్రలుజచ్చి
కోరదున్నలు గాలి - కుంట్లజచ్చి

గొప్ప నష్టంబువాటిల్ల - గుండెజెదరి
తిరిగి సేద్యంబుజేసెడి - తెరవులేక
అలమటించెడి నీకు ధై - ర్యంబుజెప్పి
భయము మాన్పెడివారేరి - రయితుబిడ్డ॥

సీ॥ పొగరుబట్టినయెద్దు - పగబట్టిగాయముల్
బడనిన్ను కొమ్ముల - బొడువవచ్చు
బండిమీదనుమోకు - బట్టిలాగెడివేళ
తెగిక్రిందబడి తల - బగులవచ్చు
చూడకగట్టుపై - కోడె త్రాచునుద్రొక్క
పడగతో యొడిసికాల్ - బట్టవచ్చు
మందువేసవిని నో - రెండి పొలంబున
వడగొట్టిప్రాణముల్ - వదలవచ్చు

అతిభయంకర రూపమై - అదలుజెంద
నీకు సేద్యంబు దాపరిం - చినదిగాని
ఫలితమేమియు లేదని - యలమటించ
చేతులందించువారేరి - రైతుబిడ్డ॥

సీ॥ రేయింబవలు తమ - రెక్కలుముక్కలై
బెదరగ చాకిరి - జేయుచుంద్రు
నిండార తొమ్మిది - నెలల చూలాండ్రు
భార్యలకూలికి - బంపుచుంద్రు
పాలపండ్లూడని - పసిబాలకులబట్టి
నెట్టి జీతములకు .. బెట్టుచుంద్రు
ఆయిజాలనిచిన్ని - అడబొట్టెలసెగ్ర
బెండలపనులు జే - యించుచుంద్రు
పచ్చి యుబ్బెడములనైన - మెచ్చితెచ్చి
ముప్పతిప్పలుబడి పొట్ట . బూడ్చుచుంద్రు
అమితదుర్భరమైన క - ష్టములనుండి
కోలుకొని లేచువెన్నడో - కూలివారు॥

సీ॥ తలనొప్పి గొడ్డళ్ళ - తగిలి కొట్టినరీతి
బాధింప ప్రాల్మాలి - పండుకొనరు
గుండెల నూపిరి - కుట్టు గట్టిగబట్టి
ప్రాణాలుబోనున్న - మానకొనరు
కొండియూడగతేలు . గుట్టి వేధించిన
కొంచెమైనను విశ్ర - మించబోరు
గడ్డపలుగు దిగి - కాలుగాయంబైన
[illegible]గూర్చుండుట - కిష్టపడరు
పొట్టకొ[illegible]ు పనులకు - బోవుచుంద్రు
ముందు పనులేమొయచుచు వా - పోవుచుంద్రు
అమిత దుర్భరమైన క - ష్టములనుండి
కోలుకొని లేచువెన్నడో - కూలివారు

శ్రీమాన్ ఇనగంటి పున్నయ్య చౌదరి
(రైతుకన్నీరు) 1948

# కూలి బాబు

గోచిపోసి బిగించి కట్టినమోటపంచ
పచ్చిళ్లు పొక్కిలంటఁగ సవరించి
పగల్లఁబర్వునట్టి బ్రిద్దజౌజౌవ్వాడ
భుజముపైఁ గావడి సొంపుపఱచి
చారవంపుగఁజుట్టి కనలిన తలగుడ్డ
పొరలుచున్నకొలంది నక్కఁబెట్టి
ముంజేతిపై వెండి మురుగదేపని జారఁ
బలుమాఱు వ్రేళ్ళతోఁ బదిలపఱచి
కాళ్లుతడఁబడంగఁ గండలు సుడియంగ
నడుమువంగి పొట్ట ముడుతవడఁగఁ
బండ్లబిగువుగూరి పరువెత్తుచున్నాఁడు
జాలిగొలుపు ముసలి కూలిబాబు
కడుపుఁ గక్కుఱితికి నిచ్చకమ్ములాడి
చేదుమేసెడు హరిఃటఁ జీమయైనఁ
గుడువ దసుమాట రవ్వంత గుర్తెఱుంగు
కార్మికున కెందుకా స్వర్గఖండమైన

నేఁటికి గార్యరంగమున నిల్చిన కార్మికకర్షక ప్రజా
నాటకసూత్రధారు లొకనాఁటికినేని దరిద్రదేవతో
బ్రాటన మంత్రబీజములు చల్లకమాత్రము ముందుకేఁగిరా
పటికిఁ దెప్పగట్ట కెదురేఁదిన మాదిరిఁ దోఁచు నెల్లెడన్

—కవి బ్రహ్మ
(క్షేత్రలక్ష్మి)

# నడవండి!

పేదపిల్లల నెత్తుకొంటూ
బాధగుండెల నొత్తుకొంటూ
కపాలాలకే హడలిపోతూ.
కపాకీలకే ఆహుతౌతూ;
వుండిపోయారా?
వుండిపోయారా!
నడవండి! ముందుకే నడవండిరా!

పంటఅంతా పండించుతూ
యింట, వంటాకందించలేకుండ,
కంటిలో కన్నీరు గ్రక్కుకొంటూ,
వంటిలో రక్తాన్ని అమ్ముకొంటూ;
వుండిపోయారా?
వుండిపోయారా!
నడవండి! ముందుకే నడవండిరా!

పూరిగుడిసెల్లోనే నివసిస్తూ
కటికి చీకట్లలోనె కదిలిపోతూ;
విషాదగాథల జీవితాల్లోనే,
భూస్వామిబాధల పీడనాల్లోనే
వుండిపోయారా?
వుండిపోయారా!
నడవండి! ముందుకే నడవండిరా!

—జగపతి

# రైతు కష్టం

సీ॥ పొలములో విత్తులు - పోసినదాదిగా
మొలవలేదని మొట్ట - మొదటి చింత
తదుపరి వర్షముల్ - దగినన్ని లేవని
దిగులు నీ వెనువెంట - దగిన చింత
దమ్మిడైన నీపొలం - బిమ్ముగా లేదని
బీడించునిన్ జేరి - పెద్దచింత
అతివృష్టిచే సస్య - మనుకూలపడకున్న
కలుగును నీయందు - గానిచింత

గీ॥ పంట సరిలేకయున్నచో - బహూళచింత
బ్రతుకుమార్గంబు గానక - బడెడి చింత
యింతచింతయు నిన్వరి - యుంచునయ్య
రమ్యగుణతేజ భారత - రైతురాజ।

(రైతుజీవితము)

కొప్పలచక్రపాణిస్వామి,

# కోలుకొని లేచు టెన్నడో

సీ॥ తలనొప్పి గొడ్డళ్ళ - తగిలి కొట్టినరీతి
బాధింప ప్రాల్మాలి - పండుకొనరు
గుండెల నూపిరి - కుట్టు గట్టిగబట్టి
ప్రాణాలుబోనున్న - మానుకొనరు
కొండియూడగతేలా - గుట్టి వేధించిన
కొంచెమైనను విశ్రి - మించబోరు
గడ్డపలుగు దిగి - కాలుగాయంబైన
యింటగూర్చుండుట - కిష్టపడరు

పొట్టకొరకయిపనులకు - బోవుచుంద్రు
ముందు పనులేమొయనుచు వా - పోవుచుంద్రు
అమితదుర్భరమైన క - ష్టములనుండి
కోలుకొని లేచుటెన్నడో - కూలివారు॥

కవిరాజశిఖామణి

—శ్రీమాన్ ఇసగంటి పున్నయ్యచౌదరి
(రైతుకన్నీరు)

# సర్వశ్రామిక రాజ్యస్థాపన

సర్వశ్రామిక రాజ్యస్థాపన
చేయుగావలె రెండురెండోయ్
రైతుకూలీ ప్రజలుజేరి
కలసీ మెలసీ రండురండోయ్ సర॥

హలముబట్టి పొలము దున్నీ
ధాన్యరాసులు ప్రజలకిచ్చి
జీవరాసుల నిలుపుచుండే
బీదరైతుకు సుఖము కలుగగ సర్వ॥

ధనికదోపిడి కునికిపట్టయి
శ్రమకుతగిన ఫలితమొందక
కష్టమొందే కూలివానికి
సౌఖ్యసంపద లబ్బునటులా సర్వ॥

గ్రామసీమల నిలచియుండీ
చేతివృత్తుల నిలుపుచుండీ
సర్వప్రజలు పొందగోరే
సరకులన్నిటి నిచ్చుచుండే
కళాకారుల కష్టమంతయు
తొలగిపోవుచు మెలగునటులా సర్వ॥

చదువుచదివీ జ్ఞానమొందీ
బాధపొందే ప్రజలమోము త్రిప్పి
కలసివచ్చుట కిచ్ఛగించే
బుద్ధిజీవులు సంఘమందున
సముచితస్థితి నందునటులా సర్వ॥

ఒకరికష్టము నొకడుదోచే
సంఘశక్తిని మార్పుజేసీ
ధనికతత్వము రూపుమాపీ
కష్టజీవులు కలసిరాగా
సర్వసోదర సమానత్వము
జగతిసంతట వెలయునటులా సర్వ॥

—త్రిపురాన రాఘవదాసు 1947.

# రైతు సోదరా!

రైతురా సోదరా
రాష్ట్రమ్ము వెన్నెముక
రైతు కసుకోస నీ
రాజనము వెలగాలి ॥రై॥
అజ్ఞానతిమిరమ్ము
లంతరించాలి
విజ్ఞాన భాస్కరుడు
వెలుగునింపాలి ॥రై॥

అతని నాగలికట్టు
ఐశ్వర్యములమిట్టు
అతని కొడవలి, ఫాల
తలపు భాగ్యపురేఖ ॥రై॥
ఎండనక వాననక
పుగనక పుట్రనక
కష్టించి పండించు
తావు వర్ధిల్లాలి ॥రై॥

—కవిసమ్రాట్ సుబ్బరామశాస్త్రి
("దేశం" నుండి)

గీ॥ తిండికి బట్టకు నుండిన
పండింపగల మేమటంచు దలతురజనులా
తిండియు బట్టయు గల్గును
ఖండితముగ వ్యవసాయకార్యమువలనన్

—ఎ. గురుమూర్తి
(పాడిపంటలనుండి)

# రైతు కూలీ ప్రజా రాజ్యం

రారండోయ్ లేలెండోయ్
దంగాజీ పన కందగనుండగ
రాజ్యస్థాపన జేయండోయ్
కర్షకకార్మిక బుద్ధిజీవుల
రాజ్యస్థాపన జేయండోయ్
కర్షకకార్మిక కళాకారుల
రాజ్యస్థాపన జేయండోయ్ ॥రా॥
పొట్టలునిండని కర్షకులారా
కడుపులుమాడే కార్మికులారా
వృత్తులబ్రతికే శ్రామికులారా
బుద్ధినిగలిగిన జ్ఞానుల్లారా
రారండోయ్ లేలెండోయ్
కర్షకకార్మిక బుద్ధిజీవుల
రాజ్యస్థాపన జేయండోయ్
కర్షకకార్మిక కళాకారుల
రాజ్యస్థాపన జేయండోయ్ ॥రా॥
పరాయిప్రభువుల పాలనలేదని
పరాకుజెందక పనిలేదోయ్
విరామమొందక నిరాశజెందక
స్వరాజ్యస్థాపన జేయండోయ్ ॥రా॥
రాజకీయ స్వాతంత్ర్యమందినా
రాజులపాలన మంతమందినా
రైతులువృద్ధిని పొందిననాడే
జాతికిజీవము కలదండోయ్ ॥రా॥

ధనికవాదమది దగ్ధమొందినా
దోపిడిదారులు నాశమందినా
కూలీక్షేమము జూచిననాడే
జాతిశ్రేయము నిజమందోయ్ ॥రా॥
యంత్రములన్నిట వృద్ధిగొందినా
నాగరికతమది సొంపుజెందినా
చేతివృత్తులను నిలపిననాడే
భారతభాగ్యము నమ్మందోయ్ ॥రా॥
కర్షకులెంతగ వృద్ధినిబొందిన
కార్మికులెన్నిగ లాభములందిన
బుద్ధిజీవులను పెంచిననాడే
జాతికి తేజము స్థిరమందోయ్ ॥రా॥

— త్రిపురాన రాఘవదాసు (1948)

# రైతు రాజ్యం

గాంధీజీ చెప్పాడంటే
ఊరకె చెప్పాడా
రైతే గద్దెను-
ఎక్కాడంటే-
రామరాజ్యమే
వచ్చివుండేది-
కల్లా కపటం
రైతుకు తెలియదు-
కనక మనకింక
లోటుండేదా-?

2

రైతులారా
రాజ్యముమీది-
రైతురాజా
రాజులుమీరూ-
రైతులరోజులు
రానేవచ్చయి-
రండీ రండీ - రైతు [illegible]-
రాజ్యం భోజ్యం-
ఇచ్చును రైతు-
రైతులరాజ్యం-
చేయాలి-
రామరాజ్యమును
చూడాలి — ఎమ్. ఎస్. ఎమ్. (1948)

# కరువు దేవతకు సమాధి కడుదాం నడవండి.

కర్షకులారా శ్రామికులారా
      కలసిమెలసి కదలండోయ్
సమరభూమిలో కరువుదేవతకు
      సమాధి కడుదాం నడువండోయ్
నడిచే నాగలి తిరిగేరాట్నం
      ప్రపంచ ప్రగతికి ప్రాణాలోయ్
విశ్వదాతలోయ్ రైతుబిడ్డలు
      ఉగాదిదీక్షలు గైకొండోయ్
జగానికంతా జీవంపోయగ
      నవధాన్యాలను పండిద్దాం
కరువుబరువులా భారతభూమిని
      సిరిసంపదలతో తేల్చేద్దామ్
భూగోళాన్ని బ్రద్దలుజేసి
      పుంజలనంజల మార్చేద్దాం
పట్టినమేడిని కట్టిన కాడిని
      వదలక చేలను దున్నేద్దాం
జీవగడ్డ మా జన్మభూమియని
      జగత్తుకంతా చాటేద్దాం
కడుపులచాళ్ల కదుళ్ళనూళ్ల
      కరువులమారికి పుత్రాళ్లు
పారా, గునపం కర్రి [illegible]
      భారతభూమికి [illegible]

కె. సఖా
(1949)

## ఆసచేయవు పరుల కష్టార్జితంబు!

ఉండతిన్నను లేకపస్తున్నఁగాని
యాసచేయవు పరుల కష్టార్జితంబు।
నాఁకలెత్తఁగ నీపంచకరుగు నతిథి
తినక, త్రావక, పోయిన దినము లేదు.

ప్రొద్దుపొడచినదాదిగాఁ బ్రొద్దుగ్రుంకు
వఱకుఁగష్టింతువేగాని యొరుల పొలాల
వారిసంపదకై యాసుఁగూరఁబోవ
వెంతనిర్మలమోయి, నీహృదయకళిక।

తలతాకట్టులు పెట్ట ధనికులదగ్గఱఁ
    బన్నుకై గొన్న రూపాయలప్పు
పూలికినాలికిం గూటికిం జాలక
    నాపుగాఁగొన్న ధాన్యంబుటప్పు
చిల్లరమల్లర చేబదులుగఁదెచ్చి
    యక్కఱగడపినయట్టియప్పు
పండుగపర్వాల బంధులవిందుకై
    సామానుగొన్న బజారుటప్పు
పాయిపాలించవచ్చిన వడ్డియప్పు
పడఁతి సొమ్ముల కుదువఁబెట్టయప్పు
వేగతీఱిన స్వాతంత్ర్య పీఠియందు
సంచరింపుము నిశ్చింత సంతతంబు.

సంఘపరివర్తనంబులు జరుగుచున్న
రాజకీయ సంక్షోభంబు రగులుకొన్న
విప్లవంబుల దేశమ్ము పీఁగుచున్న:
కృషిఁద్యజింపకుకర్షకా, కీడుగలుగు

సోమరిపోతవై జనకు సూక్తులలక్ష్యము
చేసికొంటె పో
రాములఁబ్రొద్దుపుచ్చక, నిరర్థక భూములఁ
నైనఁజెమ్మటన్
శ్యామలసస్యపంతముగ సల్పెదు కాఁపులు
నోగులైన నిం
కోమెడు వారలెవ్వరు జనోత్కరమున్
సరసాన్నదాతలై?

సైరికా, నీవుభారత క్ష్మాతలాత్మ
గౌరవ పవిత్రమూర్తివి, చూడామణివి:
ధారుణీపతి పాలనదండమెపుడు
నీహలంబుకన్నను ప్రార్థనీయమగునె?

ఓ కృషీవల! నీవు కష్టోత్కటంపు
దుర్భరావస్థయుండె కోఁదోపవడఁగ
నెవరుశాసించువారు, నీకేమికొదువ?
ఆత్మవిజ్ఞానమయముగా నలవరింపు?

'కృషీవలుడు' నుండి
కీ॥ శే॥ దువ్వూరి రామిరెడ్డిగారు

# సైనికశిక్షణ

ఆంధ్రయువక వీరులార
ఆలసింపనేలనోయ్
ఆలసింపనేలనోయ్
అందులను జేరుదోయ్
సైనికశిక్షణమునందు
సాగిముందునడుపుదోయ్
సాగిముందునడుపుదోయ్
స్వతంత్రమును నిలుపుదోయ్
॥ఆంధ్ర॥

ఏక్ దో తీన్ చార్
ఏకధాటిగాను నడచి
ఏకధాటిగాను నడచి
ఎల్లరుక్రమశిక్షణమున
నడుములుబిగియించి లెండు
నదురు బెదురులేక రండు
నదురు బెదురులేక రండు
నవ్యభారతమును గొలువ
॥ఆంధ్ర॥

శౌర్యపటిమ చూపుదోయ్
సాహసంబు నిలుపుదోయ్
సాహసంబునిలుపుదోయ్
స్థైర్యముగను నిలువుదోయ్

భరతదేశరక్షణ సి
పైనబడియె యువకుడా!
పైనబడియె యువకుడా!
బాధ్యతగను వీరుడా!
॥ఆంధ్ర॥

నెత్తురోడ్చి అసువులొడ్డి
నీతితోడ నాయకుల్
నీతితోడ నాయకుల్
నేర్పుమీఱ స్వేచ్ఛను
భారతికిని కూర్చినారు
భవ్యయశమునందినారు
భవ్యయశమునందినారు
భక్తితోడ నిలుపుకో
॥ఆంధ్ర॥

సైనికులుగ శిక్షణంబు
సత్వరముగ నుండుదోయ్
సత్వరముగ నుండుదోయ్
స్వతంత్రంబు నిలుపుదోయ్
జగతిలోన భారతీయ
శౌర్యమహిమ తెలుపుదోయ్
శౌర్యమహిమ తెలుపుదోయ్
జగద్ధితము చేయుదోయ్
॥ఆంధ్ర॥

# ప్రయోజన విద్య

చదువుచదివిన పెద్దలారా
సదయులగు సోదరజనులారా
హృదయములపై చేయినుంచి
చదువరుల దేశమున నెంచి
తెలియుడయ్యా వివరము
నిలుపుడయ్యా పరుసము
॥చదువు॥

నూటికీ పదిమంది యే మన
నేటిభారత దేశమందున
పాటవముగను అక్షరాస్యులు
నూటిగను కనుపించు వారలు
ఎంత వింతయో? గాంచుడీ
సుంతకనికర మూనుడీ
॥చదువు॥

దేశదారిద్ర్యమ్ము తొలగగ
దేశసంరక్షణము జరుగగ
యంబులు సఫలమొంద ప్ర
కాశ దీధితులలము కొనగ ప్ర
చండఖ్యాతిని గాంచగా
దండి ప్రతిభను మించగా
॥చదువు॥

భరతదేశ ప్రయోజనంబుల
సదయగాను నిరక్ష రాస్యుల
సరసముగ జదివించు భారము
సరసులగు మీదౌ ప్రచారము
పైనగలదయ తెలియుడీ
ధ్యాన మొనరగ నిలుపుడీ
॥చదువు॥

వివిధవృత్తుల వారలందున
నెవరికేసమయంబు నందున
అవునొ తీరిక అట్టితటిగని
సువిశాలమనంబుతో జని
అక్షరాస్యుల జేయుడీ
చక్షుయుగ్మమునీయుడీ
॥చదువు॥

చదువుటయు వ్రాయుటయె గాక
చదివి అర్థము చెప్పుదాక
హృదయమందున రాజకీయము
పదిలముగ నవగాహనము
సేయంగ నేర్పనగున్
న్యాయంబు గూర్పదగున్
॥చదువు॥

జాస్తి వెంకట నరసయ్య
ధూళిపాళ వెంకట సుబ్రహ్మణ్యాం

# ఎల్లపుడు రైతుగానే యుండెదన్

రైతువర్గము నాదిరా - యెల్లపుడు రైతుగానేయుండెదన్
విశ్వవ్యాప్తినాది. నిస్వార్థుడను నేను,
సకలమానవకోటికాధార - భూతుడను ॥రై॥

సూర్యచంద్రులెంత శోభించినా
విశ్వమంతా మరి యంత్రమయమైనా
నావర్గ నాశనముపట్టి భ్రాంతియేసుమా
సస్యభోగినినే విజృంభించెదనోయి ॥రై॥

పరికించుమొకపరి ప్రాపంచ విప్లవాల్
కర్షకులేగదా విప్లవసారధుల్
మమ్మునమ్మించి - మమ్మూరడించి
అధికారమునుపొంది మమ్మణచనెంచెదర ॥రై॥

నన్ను గూర్చెడుకథల్ - వట్టిస్వప్నాలోయి
నన్ను శంకించుట - అజ్ఞానమేనోయి
అణగారదుసుమా - నావిప్లవజ్వాల
అగ్నిపర్వతమె నాహృదయమోయి ॥రై॥

మారాజ్యమేగోరు సంకుచితులముగాము
నియంతృత్వమునేగోరు - నిర్దయులముగాము
సర్వగ్రామికప్రజల సమ్మేళనంబగు
రైతుకూలీ ప్రజాపాలనమె మాకాంక్ష ॥రై॥

రైతు భాగ్యవిధాత - ఆచార్యరంగా
మాయండనుండి - మమ్ముకాపాడ
యేదేశమందైన - ఏవేళనందైన
మాకింక భయమేల - మాకుభయమేల ॥రై॥

# పతితుల్లారా, పరాకుచెందక లేవండోయ్

పరపీడనచే పతితుల్లారా
పరాకుచెందక లేవండోయి
పరాకుచెందక లేవండోయి ॥పర॥

మీ కష్టార్జిత మనుభవించుచు
దాసులుగా మిమ్మెంచియుంచిన
దోపిడిదొంగల నణచి వేయను
పరాకుచెందక లేవండోయి ॥పర॥

పొలములో మరలలో శ్రమపడువారె
ఆకలి మంటచె మాడుటదేల
సోమరులుగ మరి నుండెడువారు
భోగభాగ్యముతో కులుకుటదేల
యీఅన్యాయము నంతముచేయ
పరాకుచెందక లేవండోయి ॥పర॥

నేలకు రైలుకు నదులకు గనులకు
నేతలుగా మీరందరునుండి
ప్రపంచ సౌభాగ్యమునందించి
ప్రజలందరికి వశముచేయను

కర్షక కార్మిక ప్రజారాజ్యమును
స్థాపనచేయగ లేవండోయి
స్థాపనచేయగ లేవండోయి ॥పర॥

1949

# మానవులందరు ఒకటేగాదా

మానవులందరు ఒకటేగాదా
మనుజులలో విభజనలేలనా
హరిజన గిరిజన - అను భేదములు
స్వార్థమానవుల కల్పనలే
అధికనీచ యను భావంబునకే
అవకాశము మరిలేదోయి ॥మా॥

పరపీడన ఇక గోరీకట్టగ
పతితులందరు లేవండోయి
పీడిత ప్రజల నాయకోత్తముడు
గాంధీజీ సందేశమిదే
రైతుకూలి ప్రజారాజ్యము కొరకై
అందరు ఏకము కావలెనోయి ॥మా॥

# సర్వప్రజలు లెండు లెండు

సర్వశ్రామికరాజ్యస్థాపన చేయగావలె లెండు లెండు,
సర్వప్రజలు సౌఖ్యమొందే సౌమ్యమార్గంబిదియె సుండి ॥స॥

చవిటి పర్రలు చదునుచేసి - యెండవానలో యెండితడిసి,
పంటలను పండించియిచ్చె - రైతుహాయిగ నుండవలెనోయి ॥స॥

సంఘయవసరములను దీర్చ - సరుకులను పుట్టించియిచ్చే
కార్మికుండిక సరుకుగాదోయి - కార్మికుండిక సరుకుగాదోయి॥

పీడనమునకు ప్రాణమేయగు - ధనికవాదము దగ్ధపరచి
కర్మగారపు సర్వసంపద కార్మికునకే చెందవలెనోయి॥

బుద్ధిజీవుల బలములేనిదే - భద్రతకులోటుండునోయి
మధ్యతరగతి ప్రజలహక్కుల - మోదముగ కాపాడవలెనోయి॥
కర్మకారుల సర్వసంపద ధర్మయుతముగ పెంచవలెనోయి
కర్మకారు నుపేక్షచేసిన - కళావిహీనమె జాతికి॥
దేశసంపద దేశపాలన సర్వప్రజలకు చెందవలెనోయి,
గాంధీజీ దివ్యపథమున నడచినపుడే పొందబడునోయి ॥సర్వ॥

# భారతీయ యువకా!

భారతీయయువకా - భరత భాగ్యనిర్మాత
భరతదేశ విజయరేఖ - భవ్యముగాదిద్దవోయి ॥భా॥
అరుదెంచుము ధీరతతో - అధిగమించు శూరతతో
పునఃప్రతిష్ఠింపజేయు - భారతీయ సంస్కృతిని
పునర్నిర్మించవోయి - భారతీయసంఘమును ॥భా॥
వెలిగించుము దేశములో - దివ్యజ్ఞానదీపికలు
తొలగించుము మనుజులలో - అజ్ఞానపు చీకటులు
మరలింపుము జనావళుల - మతోన్మాద భరమునుండి
తరలింపుము నీజాతిని - మహాత్మాజీ మార్గమున ॥భా॥
అదిగో అశోక చక్రం
మానవాభ్యుదయ చిహ్నం
అహింసాత్మక స్వరూపం
అంతర్జాతీయ ధర్మచక్రం।
మానవజాత్యుద్ధరణమె - మనఆశయం
మానవకళ్యాణమె - మనఆదర్శం
ఏకవసుధ నిర్మాణమె - మనసిద్ధాంతం
ఏకసంఘజీవనమె - మన కర్తవ్యం
పూరింపుము విజయశంఖం - మ్రోగింపుము జయభేరి
సాధింపుము ఘనవిజయం - స్థాపింపుము నవజీవనం ॥భా॥

ఎంత కష్టించినా - ఎంత శ్రమపడినా
ఎంతనమటోడ్చినా - సన్నాళ్లు దొర్లినా
తొలగదా యీకూటికరువు
తొలగదా యీకడుపు మంట ||ఎం||
ఎవరు పాలించినా, ఎవరేమిచేసినా,
ఏవిధానముపోయి, ఏమేమివచ్చినా.
తొలగదా యీ కూటికరువు
తొలగదా యీ కడుపుమంట ||ఎం||
రక్తమాంసాదులు బలిచేసి నప్పటికి
శక్తిసామర్థ్యాలు - శోషించి నప్పటికి
ఆకటి మంటలు శ్రమజీవికా
భాగ్యభోగములన్ని సోమరులకా ||ఎం||
ఇదియేమి ఖర్మమో - ఇదియేమి చోద్యమో
ఇదియేమి నిర్ణయమో - ఇదియేమి ధర్మమో ||ఎం||
కష్టపడువారలకు సుఖమేలలేదు
కష్టించువారలకు సుఖమేలలేదు ||ఎం||

—కొత్తపల్లి పున్నయ్య

## మొండి బ్రతుకు

"మండే ఎండలో
బండరాళ్ళ చేలో
ఎండే గుండెలను
పిండుతున్నా,
ఇంట్లో యిత్తులులేవు
ఒంట్లో సత్తువ లేదు
బారెడు పండని
చవిటి నేల
చచ్చు నేల
సగం చచ్చిన ముసలిది
పస్తులుపండే పెండ్లాం
డిసిమొల పిల్లలు
ఒకపక్క గోడు
ఒకపక్క పోడు
చావనియ్యరు
బతకనియ్యరు
బండబతుకు
మొండిబతుకు"

—పంతల లక్ష్మయ్య

# కర్షకా

నాగేటి కఱ్ఱపై
నాధారపడియున్న
నాపోషకులకోసమే కష్టాల
నెన్నైన పడతాను నేన్ నా॥

నా జోడు గిత్తలే
నా ప్రాణమిత్రాలు
నా భార్య బిడ్డలే
నా యంగ రక్షకులు
నా కార్మికావళులె
నా ప్రజలు నా బలము
నా పంట లక్ష్మియే
నా ధనాగారంబు
నాదు పర్ణకుటీరమే
నాదు రాజ్యంబు నా॥

నా యాలమందలే
నా కామధేనువులు
నా కోడెదూడలే
నాకు మంచి యశ్వములు
నా దున్నపోతులే
నాకు గజయూధంబు
నాచేతి ములుగర్రె
నాకు వజ్రాయుధము
నాదు రాజ్యములో
ననాధులింకుండరు నా॥

నా పొలము సేదున్ని
నాదు ప్రజలను గాతు
ఎవ్వరెదిరించినన్
ఎలుగేసి త్యాగముతో
ఎదిరింతు బెదిరింతు
నెన్నైన సహియింతు
రైతుకూలి ప్రజా
రాజ్యస్థాపనకునై
నాసర్వ మర్పింతు
నాప్రాణ మర్పింతు నా॥

నా పంట నెల్లనూ
నా చెంతనే గొనియు
నేను కావలెనన్న
నెర్పరిగ నాకండ్లు
కప్పి నను నొప్పించి
కడువిలువ గైకొనే
బ్లాక్‌మార్కెట్ వారి
మాయలను ఖండించి
పతిత ప్రజాళినే
సతము సేవించెదను నా॥

ఆచార్యరంగ, నా
యండ నున్నాడోయి
హాలికుల యిబ్బందు
లణగారిపోతాయి

ధన మదాంధులతృష్ణ
తగ్గించి వేస్తాను
శిక్షింపరుల నింక

లక్ష్యమే చేయను
స్వార్థమున్నది సాస్వ.
రాజ్యంబులో వలదు. నా॥

—శీల్ల్లా రాజులరెడ్డి

# క్షేత్ర జీవి

సీ॥ పరధర్మములు మెచ్చి పరువులెత్తెదవేల కోటిసంపద్యలు కొంగ్రొత్తపాటియగునె
పట్టణంబుల(జూచి లొట్టపైచెదవేల తల్లికౌగిలిగదా పల్లెటూరు
కొంప నిప్పున(గూల్చు కోర్టులంపట ఏల చిద్దు తీర్పరిలేదె పెద్దకాపు
బక్కరైతును ద్రొక్కిపట్టు(జూచెదవేల మేలోర్వకెవ్వాడు కోయుకొనియె
గీ॥ కలవరించెదవేల కుల్కంబు కొలకు విషకణంబది నీదు జీవితపు సుధకు
సడలిపోయిన శీలంబు సంతరించి కీర్తిగనవయ్య ! భారతక్షేత్రజీవి !

—శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరి

# మార్క్సు - రంగా

1\. మార్క్సు మహాశయుండపుడు మానవలోకమునన్నించి ఓ
కార్మికులార యేకముగగంచు ప్రపంచమునేలగానన౯
కర్షకులార లెండు మిముగాదన నెవ్వరునోపరీభువి౯
మీరలె రాజ్యమేలదగు మేటులటంచును రంగబాబనె౯
2\. ఇంతియెగాదు తేదగలదింకను పీరలబోల్చిచూడగ౯
ఆత(డుగోరినా(డు భువినచ్చగ కార్మికరాజ్యమొక్కటే
నీత(డు గోరినాడవని నెల్లరుమెచ్చగ రైతుకూలి ధీ
మంతుల రాజ్య మీపుడమిమానుగశాంతియహింస లేర్పడ౯॥

—బండ్లమూడి శివరామకృష్ణ

# ఇదో నినాదం

ఇదో నినాదం ఇదో నినాదం
రైతుకూలీప్రజా రాజ్యనినాదం....॥

హిమగిరిశిఖరాల్ విరిగిపోయినా
ఏడుసాగరాల్ ఇంకిపోయినా
మిన్నుమన్నులే మిళితములైన
సన్నగిల్లదోయ్ సమరనినాదం....॥

నిరంకుశరక్కస నితతులేకమై
ప్రచండసమరము ప్రజ్వలించినా
భూనభోంతరాల్ ప్రతిధ్వనులతో
ఊగిసలాడె ఉగ్రనినాదం....॥

ధనికులగుండెలు ద్రవించిపారగ
పీడితశక్తులు పిరికిపందలై
ప్రాణభీతితో పరుగులుదీయగ
విజయముచేకొను విప్లవనినాదం... ॥

ప్రపంచబాధిత ప్రజలకంఠముల
ప్రభవించినదోయ్ ప్రచండ నినాదం
రైతుకూలీప్రజా రాజ్యస్థాపనకొరకు
సమరాగ్నిరగిల్చే అమరనినాదం....॥

— కె. సభా

## ★ తెలుగోడా! ★

చేయెత్తి జై కొట్టు తెలుగోడా
గతమెంతో ఘనకీర్తి గలవోడా

సాటిలేనిజాతి
ఓటమెరుగని కోట
నివురుగప్పి నేడు
నిదురె పోతుండాది
జై కొట్టి మేల్కొలుపు తెలుగోడా
గతమెంతో ఘనకీర్తి గలవోడా

వీరరక్తపుధార
వారబోసినసీమ
పలనాడు నీదెరా
వెలనాడు నీదెరా
బాలచంద్రుడు చూడ ఎవరోడోయ్
తాండ్రపాపయగూడ నీవోడూ

నాయకీ నాగమ్మ
మల్లమాంబ, మొల్ల
మగువ మాంచాల నీ
తోడబుట్టిన వోళ్ళు
వీరవనితల గన్న తల్లేరా
ధీరమాతల జన్మభూమేరా.

గతములో నీకీర్తి
కతలన్ని సెప్పారు
పసయేడ గాబపు
వుసిలేక పోయెరా
బ్రతుకె బరువై యుంటిసీనాడూ
శతపోరి సాధించు తొలి పీఠ

నాగార్జునుడికొండ
అమరావతీ స్థూప
భావాలపుట్టలో
జీవకళ పొదిపావు
అల్పుడను కానంచు తెల్పావూ
శిల్పివంచివి దేశదేశాల

రాజ్యమంటే వీర
భోజ్యమన్నాడు మన
తిక్కనార్యుని మాట
ధీరులకు బాటరా
పూర్వపౌరుషమెరిగి బ్రతకాలి
కార్యశూరులు నేడు కావాలోయ్

దేశమంటే వట్టి
మట్టి కాదన్నాడు

మనుషులన్నమాట
మరువబోకన్నాడు
అమరకవి గురజాడ నీవాడు
ప్రజల కవితనుబాసి చూపాడోయ్

రాయలేలినసీమ
రతనాల సీమరా
దాయగట్టే పరులు
దాచిదోస్తుంటారు
నోరెత్తి యడుగరా దానోడా
వారసుడ నీవేర తెలుగోడా

వంశధారా – నాగావళి
కల్లోల గౌతమీ
వెల్లువల క్రిష్ణమ్మ
తుంగభద్రా తల్లి
పొంగిపారిన చాలు
ధాన్యరాసులె పండు దేశాన
కూడుగుడ్డకు కొదువలేదోయ్

పసిడిపాతరనీది
పరులనోరూరెనోయ్
నీలా నీకేపెట్టి
నెత్తిచేయెట్టారు
దేశాన్ని దిగమింగి పోయినారోయ్
మోసాన్ని గుర్తెరిగి కాపాడోయ్

ఉత్తరాదీ మొదలు
దత్తమండలమంత
తెలగాణప్రాంతముతో
చెలిమి గలిగించాలి
కలిసి మెలిసినేడు శోభాలోన్
కలిమి బలిమి కూర్చుకోవాలి

ముక్కోటి బలగమోయ్ !
ఒక్కటై మనమంటె
యిరుగు పొరుగూలోన
వూరుపేరుంటాది
తల్లివాక్కటె నీకు తెలుగోడా
సవతిబిడ్డలనోరు మనకేల

పెనుగాలి వీచింది
అణగారి పోయింది
నట్టనడి సంద్రాన
నావ నిలిచుండాది
చుక్కానిబట్టరా తెలుగోడా
నావ దరి జేర్చరా మొనగాడా

స్వాతంత్ర భారతిలో
స్వేచ్ఛతో మనజాతి
లాయలాస లేని యూ
కైలాస మౌతాది
చేయిగలిపి సాధించు స్వరాజ్యం
జయమంది భోగించు నీరాజ్యం

శ్రీ క్రిష్ణ

(ఆంధ్రమహాసభ విశేషసంచిక)

# పుష్పాంజలి

ఎత్తవోయి నీ జయజెండా,
విప్పవోయి నీ ప్రియకాండా.
స్వతంత్రభారత చరితచ్ఛాయలు
బ్రహ్మాండమున నిండా
ఎత్తవోయి నీ జయజెండా,
విప్పవోయి నీ ప్రియకాండా.
ఉదయాస్తాద్రుల తలవాకిండ్లను,
సేతు శీతనగ శిఖరాగ్రములను,
మువ్వన్నెలును పొదిగీ పొందీ
ఏకస్వామిక రేఖ నలందా,
ఎత్తవోయి నీ జయజెండా,
విప్పవోయి నీ ప్రియకాండా.
కపటవంచనా నిపుణ తంత్రముల
మారణహింసా మధిత చిత్తమయి
ద్వేషలోభములు తెరలి జ్వలింపగ
మసలి భ్రమించే మనుకుల మరయగ
ఎత్తవోయి నీ జయజెండా.
మానవమైత్రీ మంగళతంతువె
మంత్రాంగములకు మూలసూత్రమని
సత్యాగ్రహఋషి చాటినపాఠము
ఎల్లజాతులును పల్లవిపాడ
ఎత్తవోయి నీ జయజెండా,
విప్పవోయి నీ ప్రియకాండా.

—రాయప్రోలు సుబ్బారావు

28972
అన్నమయ్య ఆధ్యాత్మిక గ్రంథాలయం
అన్నమయ్యవీథి, గుంటూరు-6

# వందేమాతరం

సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం,
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం,
ఫుల్లకుసుమిత ద్రుమదళశోభినీం.
సుహాసినీం సుమధుర భాషిణీం.
సుఖదాం వరదాం మాతరం॥ వందేమాతరం.
త్రింశత్కోటికంఠ కలకల నినాద కరాలే
ద్విత్రింశత్కోటి భుజైర్ధృతఖర కరవాలే
అబలా కేన మా ఏతబలే,
బహుబల ధారిణీం నమామి తారిణీం
రిపుదళవారిణీం మాతరం॥
తుమి విద్యా తుమి ధర్మ,
తుమి హృది తుమి మర్మ,
త్వంహి ప్రాణాః శరీరే,
బహుతే తుమి మా శక్తి,
హృదయే తుమి మా భక్తి.
తోమరయి ప్రతిమా గడి మందిరే మందిరే,
త్వం హి దుర్గా దశప్రహరణధారిణీ
కమలా కమలదళ విహారిణీ
వాణీ విద్యాదాయినీ నమామి త్వాం
నమామి కమలాం అమలాం అతులాం
సుజలాం సుఫలాం మాతరం
వందే మాతరం!
శ్యామలాం సరళాం సుస్మితాం భూషితాం
ధరణీం భరణీం మాతరం॥

# ఉత్తమ జాతీయ తెలుగు గ్రంథములు

| | | |
|---|---|---|
| కంట్రోల్లు : రైతురక్షణ | ఆచార్యరంగా | 0—1—0 |
| జాతీయ విప్లవపంథా | ,, | 1—0—0 |
| పాకిస్థాన్ | ,, | 0—8—0 |
| కమ్యూనిస్టులు : రైతులు | ,, | 1—8—0 |
| హరిజన నాయకుడు | ,, | 1—0—0 |
| ఆచార్య రంగా (జీవితచరిత్ర) | గొర్రెపాటి వెంకటసుబ్బయ్య | 5—0—0 |
| యూరపు కథలు | | 1—0—0 |

ఇంకా యే యితర రాజకీయార్థిక విషయాలపైన మీకే గ్రంథములు కావలసినా యీక్రిందివారికి వ్రాయండి. ఇంగ్లీషులో రంగాజీ రచనలన్నీ దొరకును.

ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెసు
ఆంధ్రరత్న భవనం, గవర్నరుపేట, విజయవాడ.

లేక

ది ఆంధ్ర కిసాన్ పబ్లికేషన్సు లిమిటెడ్
పూర్ణానందంపేట, విజయవాడ. 2.